# తెలుగురాష్ట్రం

తెలుగు దినపత్రిక

APTEL/2016/66202

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 29 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శుక్రవారం 21 మార్చి 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amlapuram Vol:10 Issue : 29 21-03-2025 Edirtor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-










## ఈ నెల 27న ఉప ఎన్నికలు

అమరావతి మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న పదవులను పరోక్ష పద్ధతిలో భర్తీకి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 27న ఉప ఎన్నికలు నిర్వహించనుంది. కడప జెడ్పీ ఛైర్మన్, కర్నూలు జెడ్పీ కోఆప్టెడ్ మెంబర్.ఎంపీపీలు - 28, వైస్ ఎంపీపీలు - 19, మండల ప్రజాపరిషత్లో కోఆప్టెడ్ సభ్యులు - 12 పోస్టులకు ఎన్నిక జరగనుంది. ఈ నెల 27వ తేదీన... అలాగే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 214 ఉపసర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ లో పేర్కొంది. పదవుల భర్తీకి వేర్వేరుగా ఏడు నోటిఫికేషన్లను రాష్ట్ర

- తరువాయి 2లో..

# సామాజిక న్యాయం కోసం...
# తమ నిబద్ధతను నిరూపించుకున్నాం

అమరావతి మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

**ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం: చంద్రబాబు**

**ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకత**


జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు. చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు.

**ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి వుంది**

ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

**ఆర్డినెన్స్ జారీ చేసి, చట్టం**

మంద కృష్ణ మాదిగ ఉద్యమం సమయంలో మాదిగల సమస్యలను గుర్తించి, జస్టిస్ రామచంద్ర రావు కమిషన్ వేసి, వారి సిఫార్సుల మేరకు నాలుగు కేటగిరీలుగా వర్గీకరించామని చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్ జారీ చేసి, చట్టం కూడా తీసుకువచ్చామని గుర్తు చేశారు. జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ కూడా వర్గీకరణ అవసరమని సమర్థించిందని, ఇటీవల జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా



ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని తెలిపారు.

**కుల వివక్షత నిర్మూలన**

ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన

- తరువాయి 2లో..

## దొంగల్లా వచ్చి సంతకాలా - వైసిపి ఎమ్మెల్యేలపై స్పీకర్ ఫైర్



అమరావతి మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వెలగపూడి %-% వైసిపి సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు ఎపి శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు . ఇది మంచి పద్దతి కాదని అన్నారు. రిజిష్టర్లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని వ్యాఖ్యానించారు. నేడు అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు

**మొఖం చాటేయడం ఏమిటీ..**

ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని, మొఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టికలో సంతకాలు చేసి సభకు రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాధ రెడ్డి, విశ్వేశరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లిపోయారన్నారు. లోపల సభ జరుగుతుంటే బయట రిజిస్ట్రార్లో సంతకాలు పెట్టి పారిపోతున్నారని

- తరువాయి 2లో..

## ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు కారణం ఇద్దరు వ్యక్తులు: పవన్ కల్యాణ్

- ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ
- ప్రసంగించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు, మంద కృష్ణ ఎంతో కృషి చేశారన్న పవన్



అమరావతి మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఇవాళ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు ఇద్దరు వ్యక్తులు కారణమని... వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. మంద కృష్ణ మాదిగ ప్రారంభించిన ఉద్యమాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారని వివరించారు. గతంలో ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని, గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయని వెల్లడించారు. తాను కూడా ఈ విషయంలో ఎంతో ఆసక్తి చూపించానని, ఉన్నతంగా ఆలోచించే దళిత మేధావులను కలిశానని తెలిపారు. తమ పేర్లకు చివర కులాల పేర్లను పెట్టుకోవడం అగ్రవర్ణాల్లోనే చూస్తుంటామని, కానీ మంద కృష్ణ తన పేరు చివరన కులం పేరును పెట్టుకోవడం సాహసోపేతం అని

- తరువాయి 2లో..



## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చే "అమరావతి చిత్ర కళా వీధి" పోస్టర్ ఆవిష్కరణ

అమరావతి మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమిషన్ ఛైర్పర్సన్ శ్రీమతి తేజస్వి పొడపాటితో కలిసి "అమరావతి చిత్ర కళా వీధి" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఈ ప్రత్యేకమైన కళా ఉత్సవం ఆంధ్రప్రదేశ్ లోని కళాకారులందరికీ ఒక ఆశాకిరణంలా నిలుస్తుందని అన్నారు. ప్రతిభావంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించడానికి, గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. శ్రీమతి తేజస్వి పోడపాటి మాట్లాడుతూ సంవత్సరాలుగా విస్మరించబడిన కళాకారులను ప్రోత్సహించడానికి సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం ఒక వాగ్దానం మాత్రమే కాదని, కళాకారుల సాధికారతకు ఒక స్పష్టమైన చర్య అని, కళాకారుల సంఘం నుండి అపూర్వమైన స్పందన లభించిందని ఆమె పునరుద్ఘాటించారు. 2025 ఏప్రిల్ 4న రాజమండ్రి లాలా చెరువు రోడ్డులో జరగనున్న "అమరావతి చిత్ర కళా వీధి" కార్యక్రమం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేయడం విశేషం. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి కళాఖండాలను ప్రదర్శించి విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పిస్తుందని అన్నారు.

## నా హృదయం కృతజ్ఞతాభావంతో
# నిండిపోయింది: చిరంజీవి

- యూకే పార్లమెంటులో చిరంజీవికి అపురూప సన్మానం
- లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు అందించిన బ్రిడ్జ్ ఇండియా గ్రూప్
- సోషల్ మీడియాలో చిరంజీవి పోస్టు



అమరావతి మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

యూకే పార్లమెంట్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఘన సన్మానం లభించింది. ఎంతోమంది పార్లమెంటు సభ్యులు, మంత్రులు, సహాయ మంత్రులు, దౌత్యవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్ ఇండియా బృందం ఆయనకు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందజేసింది. దీనిపై చిరంజీవి సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "ఇంతమంది ప్రముఖుల సమక్షంలో ఈ గౌరవం పొందడం పట్ల నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. వారి నా గురించి చెప్పిన విషయాలు ఎంతో సంతోషాన్ని కలిగించాయి. బ్రిడ్జ్ ఇండియా బృందం అందించిన జీవితకాల సాఫల్య పురస్కారం నన్ను ఎంతగానో

- తరువాయి 2లో..

## త్వరలో 10,762 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ : హోంమంత్రి అనిత



అమరావతి మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

10,762 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేస్తామని హెూం మంత్రి అనిత అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో 16,862 కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. త్వరలో 6,100 ఉద్యోగాల నియామకం పూర్తవుతుందన్నారు. మిగిలిన 10, 762 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అనుమతి రాగానే రిక్రూట్మెంట్ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. పోలీసులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10-15 లక్షలు కుటుంబానికి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# పేరు ఏదైతేనేం... అంతా అణచివేతే!

దేశంలో, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వంలో, ఉన్న పాలన స్వభావాన్ని ఎలా నిర్వచించాలి, దాన్ని 'ఫాసిజం' అనాలా, 'నయా ఫాసిజం' అనాలా, 'నయా ఫాసిజం లక్షణాలు' అనాలా అని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నాయకత్వం మల్లగుల్లాలు పడుతున్నదని ప్రచార సాధనాలలో వార్తలూ, వ్యాఖ్యలూ వస్తున్నాయి.

ఆ పార్టీకే చెందిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాత్రం తన విధానాల ద్వారా, ఆచరణ ద్వారా, బహుశా మౌనం ద్వారా కూడా ఆ చర్చను మరొక స్థాయికి తీసుకు పోదలచుకున్నట్టున్నారు. కార్పొరేట్ ప్రయోజనాల పరిరక్షణ, ప్రజల సామూహిక ఆందో ళనల అణచివేత, వ్యక్తిగత ఆందోళనల పట్ల మౌనం అనే మూడు విషయాలలో ఆయన ప్రభుత్వం, ఏ పేరు పెట్టినా, కేంద్ర ప్రభుత్వం చేయదలచిన, చేస్తున్న పనులనే చేసి చూపిస్తున్నది.

కేరళలోని వియ్యూర్ సెంట్రల్ జైలులో టి. ఆర్. రూపేష్ అనే మావోయిస్టు ఖైదీ ఉన్నారు. కేరళ మావోయిస్టు పార్టీ నాయకులలో ఒకరైన ఆయనను, ఆయన సహచరి షైనా, మరొక ముగ్గురు అనుచరులతో సహా 2015 మేలో తమిళనాడులోని కోయంబత్తూరులో అరెస్టు చేశారు. అంతకు ముందువీ, ఈ పదకొండేళ్లలో పెట్టినవీ కలిసి ఆయన మీద మొత్తం 43 కేసులున్నాయి. అందులో ఒక కేసు విచారణ జరిగి, ఆయన నిర్దోషిగా తీర్పు వెలువడింది. పదమూడు కేసులు డిశ్చార్జి అయ్యాయి.

ఒక కేసులో శిక్ష పడి, శిక్షాకాలం ముగిసిపోతుండగా, విడుదల కాకుండా చూడడానికి రాష్ట్ర ప్రభుత్వం పదకొండేళ్ల కిందటి కేసు తవ్వి తీసింది. జైలు అధికారులు ఇవ్వవలసిన రెమిషన్ ఇవ్వకుండా ఉండిపోయారు.

ఇదంతా రాష్ట్ర ప్రభుత్వ మహత్కార్యమే గాని ఇప్పుడిక్కడ చర్చ అది కాదు. రూపేష్ జైలుకు వెళ్లక ముందే కవిగా, రచ యితగా గుర్తింపు పొందారు. అజ్ఞాతవాసంలో ఉండగానే, 2013లో వెలువడిన ఆయన మొదటి నవల 'వసంత్తిలె పూమరంగళ్' (వసంతకాలపు పూలచెట్లు) మలయాళ సాహిత్య లోకంలో విస్తృత చర్చకు దారి తీసింది. అంతకు ముందు న్యాయ శాస్త్ర పట్టభద్రుడైన రూపేష్ గత పదేళ్ల జైలు జీవితంలో చరిత్రలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి, తత్వశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నారు.

జైలు రేడియో నడుపుతున్నారు. బాడ్మింటన్ క్రీడా కారుడిగా పేరు తెచ్చుకున్నారు. వీటితో పాటే, జైలులో ఆయన తన రెండో నవల రాశారు. 'బంధితారుడె ఒర్మక్కురిప్పుగళ్' (ఖైదీల జ్ఞాపకాలు) అనే ఈ నవల ప్రచురణను అనుమతించమని జైలు అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. దాదాపు 130 పేజీలు గల ఈ నవల ఇతివృత్తం ఒక కవి%-%రాజకీయ కార్యకర్త జైలు జీవితం.

జైళ్ల నిర్వహణ రాజ్యాంగంలో రాష్ట్రాల జాబితాలో ఉన్న అంశంగా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నాయకత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి ఒక ఖైదీకి ఉన్న ఈ రాజ్యాంగ బద్ధ హక్కును గౌరవించి అనుమతి ఇచ్చే అధికారం ఉంది. జైలులో ఉన్న ఖైదీకి తన రచనను ప్రచురించుకునే హక్కు ఉందని సుప్రీం కోర్టు ఇచ్చిన ఎన్నో తీర్పులు చెబుతున్నాయి.

కాని రూపేష్ లిఖితపూర్వక దరఖాస్తుకు వియ్యూర్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ నెల గడిచినా అధికారిక జవాబు ఇవ్వలేదు. దరఖాస్తును పై అధికారులకు పంపామని, జవాబు కోసం వేచి చూస్తున్నామని తాత్సారం చేశాడు. నవలలో జైలుకు, యూఏపీఏ, కోర్టు ప్రస్తావనలు ఉన్నాయి గనుక అనుమతి ఇవ్వబోమని నోటిమాటగా చెప్పాడు. తన నవల ప్రచురణకు అనుమతించకపోతే, ఎమర్జెన్సీలో క్యాలికట్ రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి రాజన్ హత్య చేయబడిన మార్చ్ 2న ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభిస్తానని రూపేష్ అధికారులకు తెలియజేశారు. మిత్రుల సలహా మేరకు దాన్ని ఒక్కరోజు నిరాహారదీక్షగా మార్చారు. అప్పటికే నవల డీటీపీ ప్రతి చదివిన కె. సచ్చిదానందన్, అశోకన్ చారువిల్,ఎన్. ఇ. సుధీర్ వంటి మలయాళ సాహిత్య ప్రముఖులెందరో ఆ నవల కళాత్మక విలువను ప్రశంసిస్తూ, ప్రచురణను అడ్డుకోవడం లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి తగదని ప్రకటించారు. 'సృజనాత్మకత నేరం కాదు' అనే శీర్షికతో సామాజిక మాధ్యమాలలో, ఇతర ప్రచార సాధనాలలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతున్నది. ముఖ్య మంత్రికి బహిరంగ లేఖలు వెలువడుతున్నాయి. ఒక ఖైదీ రచన ప్రచురణను ఫాసిస్టు, నయా ఫాసిస్టు, నయా ఫాసిస్టు లక్షణాలు గల ప్రభుత్వం అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే అర్థం చేసుకోవడం సులభమే. కాని ఆ పని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రభుత్వం చేయడమే ఆశ్చర్యకరం, విషాద కరం. అదే ప్రభుత్వపు మరి రెండు విధానాలు కూడా ఈ నేపథ్యంలోనే ఆసక్తికరమైనవి. కేరళలోని ఆశా (అక్రెడిటెడ్ సోషల్ హెల్త్ యాక్టివిస్ట్స్ %-% ఏఎస్‌హెచ్ఏ) సిబ్బందిలో అత్యధికులు ఈ సోమవారానికి ముప్పై ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నారు. రోజుకు ఎనిమిది గంటలు పని చేస్తున్నప్పటికీ తమను ఉద్యోగులుగా కాక వాలంటీర్లుగా గుర్తించడం మానేయాలని, అధికారపక్షం ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసినట్టు గౌరవ వేతనాన్ని రూ. 7,000 నుంచి రూ. 21,000కు పెంచాలని, ఉద్యోగ విరమణానంతర సౌకర్యాలు కల్పించాలని ప్రధాన డిమాండ్లతో, మరెన్నో డిమాండ్లతో ఈ సమ్మె జరుగుతున్నది. అనేక రాష్ట్రాలలో ఇవే డిమాండ్ల మీద సీపీఎం కార్మిక సంఘం సీఐటీయూ ఆందోళనలు నిర్వ హిస్తున్నది. కాని కేరళలో సీఐటీయూ కాక మరొక సంఘం ఈ ఆందోళనను నిర్వహిస్తున్నందువల్లనేమో ప్రభుత్వం ఆందోళన కారులతో చర్చలకు కూడా సిద్ధపడడం లేదు. గౌతమ్ అదానీ కంపెనీల మీద విదేశాలలోనూ, దేశంలోనూ లెక్కలేనన్ని విమర్శలు వస్తుండగా, కేరళ ముఖ్యమంత్రి మాత్రం అదానీ మీద పొగడ్తలు కుమ్మరించడంలో దేశ ప్రధానితో పోటీ పడుతున్నారు. ఇందుకు ప్రతిఫలంగా అన్నట్టు, కొద్ది వారాల కిందనే కొచ్చిలో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్‌లో కరణ్ అదానీ అదే స్థాయిలో నరేంద్ర మోదీ, పినరయి విజయన్‌లు ఇద్దరినీ ఒకే ఊపులో పొగడ్తల్లో ముంచెత్తాడు. ఏది ఫాసిజం? ఏది నయా ఫాసిజం? ఏవి నయా ఫాసిస్టు లక్షణాలు? ఓ మహాత్మా! ఓ మహర్షీ!

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు..

# 70 మంది మృతి!




గాజా : ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్‌అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు దానికి దక్కింది.

మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు.

బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్‌అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

## యూఎస్ విద్యాశాఖ మూసివేత దిశగా ట్రంప్ అడుగులు!

**వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి ప్రభుత్వ వ్యయం తగ్గింపుపై దృష్టిపెట్టారు. అందులోభాగంగా విద్యాశాఖలో భారీగా ఉద్యోగాల కోతలు పెడుతోన్న ఆయన.. ప్రస్తుతం దానిని మూసివేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆ దిశగా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉదారవాద భావజాలంతో విద్యాశాఖ కలుషితమైందని ఆయన భావిస్తున్నట్లు పేర్కొన్నాయి.**



"విద్యాశాఖను మూసివేయడానికి, ఆ శాఖ అధికారాలను రాష్ట్రాలకు తిరిగి ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అమెరికా ప్రజలకు అందుతోన్న సేవల్లో అంతరాయం లేకుండా చూసుకోవాలి" అని విద్యాశాఖ మంత్రి లిండా మెక్‌మాన్‌ను ఉద్దేశిస్తూ ఉన్న వైట్‌హౌస్ ఫ్యాక్ట్‌షీట్‌ను అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అయితే అమెరికా చట్టసభల ఆమోదం లేకుండా దానిని మూసివేయడం దాదాపు అసాధ్యమే. అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన విషయం తెలిసిందే. దానిలోభాగంగా ఆ శాఖలో లోని సిబ్బందిలో సగం మందిని తొలగించే ప్రయత్నాల్లో ఉన్నామని గతంలో ప్రభుత్వం తెలిపింది. విద్యాశాఖ మంత్రిగా లిండా మెక్‌మాన్ బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజుల్లోనే ఆ పని మొదలుపెట్టారు. "ట్రంప్ నాకు ఇచ్చిన ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. విద్యాశాఖను మూసివేసేందుకు మేం కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాల్సి ఉంటుందని తెలుసు. కానీ ఇప్పుడు తీసుకున్న నిర్ణయం అవసరానికి మించి ఉన్నవారిపై కత్తెరవేయడం కిందికే వస్తుంది" అని లిండా ఇటీవల పేర్కొన్నారు. విద్యాశాఖను తొలగించి, దానిని రాష్ట్రాలకు అప్పగిస్తానని చెప్పారు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించే నాటికి విద్యాశాఖలో 4,100 మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో 600 మంది స్వచ్ఛందంగా పదవీవిరమణ చేయడానికి ముందుకొచ్చారు.

### సామాజిక న్యాయం కోసం...

# తమ నిబద్ధతను నిరూపించుకున్నాం

వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు.

ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి వుంది

రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## దొంగల్లా వచ్చి సంతకాలా - వైసిపి ఎమ్మెల్యేలపై స్పీకర్ ఫైర్

అన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని వారికి హితవు పలికారు అయ్యన్న పాత్రుడు .

**మైక్ ఇస్తాం%% గౌరవంగా సభలో మాట్లాడండి..**

దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు. ఇప్పటికైనా ఈ విధానం మాని సభకు రావాలని వైసిపి సభ్యులకు సూచించారు.

## ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే అందుకు కారణం ఇద్దరు వ్యక్తులు: పవన్ కల్యాణ్

అభివర్ణించారు. ఇక, ఏపీలో మాల కులస్తులు ఎక్కువగా ఉంటారని, తెలంగాణలో మాదిగలు ఎక్కువగా ఉంటారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాల్లోనూ ఆయా కులాల జనాభాలో తేడాలు ఉన్నాయని తెలిపారు. ఇలా ఒక్కో చోట ఒక్కో కులం ఆధిక్యంలో ఉందని, ఈ నేపథ్యంలో వర్గీకరణ చేయడం అనేది ఎంతో సమతుల్యంతో చేయాల్సిన పని అని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ బిల్లును జనసేన తరఫున మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.

## ఏపీలో మోగిన ఎన్నికల నగారా

ఎన్నికల సంఘం జారీ చేసింది. పూర్తి వివరాలకు ఆయా జిల్లా ఎన్నికల అధికారులను సంప్రదించవచ్చని తెలిపింది. దీంతో ఈ పదవులను అధికార పార్టీ తమ సొంతం చేసుకునేందుకు వ్యూహం రచిస్తుంది. తమ వారిని కాపాడుకునేందుకు వైసీపీ గట్టి ప్రయత్నాలే చేయాల్సి ఉంది.

## నా హృదయం కృతజ్ఞతాభావంతో నిండిపోయింది: చిరంజీవి

ఆనందపరిచింది. నా అభిమానులు, రక్తదానంతో నా రక్త సోదరులు, రక్త సోదరీమణులుగా మారిన ప్రతి ఒక్కరికీ, సినీ కుటుంబం, శ్రేయోభిలాషులు, స్నేహితులు, నా కుటుంబ సభ్యులు, నా ప్రయాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ, నేను చేపట్టిన మానవతావాద కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ గౌరవం నా పనిని మరింత ఉత్సాహంతో కొనసాగించడానికి నన్ను ప్రేరేపిస్తుంది. మీ అందరి అందమైన అభినందన సందేశాలకు ధన్యవాదాలు" అంటూ చిరంజీవి స్పందించారు. అంతేకాదు, తనకు యూకే పార్లమెంటులో జరిగిన సన్మానం తాలూకు ఫొటోలను కూడా చిరంజీవి పంచుకున్నారు.

## విశాఖ స్టేడియానికి వైఎస్ పేరు తొలగింపుపై నిరసనలో పాల్గొన్న ద్రోణంరాజు శ్రీవత్సవ



విశాఖపట్నం మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖపట్నం మధురవాడ క్రికెట్ స్టేడియం దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది.విశాఖ ప్రగతికి రాచబాటలు వేసిన వైయస్ఆర్ ను కూటమి ప్రభుత్వం తీవ్రంగా అవమానించింది.ఈ సందర్భంగా తొలగించిన పేరు యాధావిధిగా పెట్టాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ గారు,నగర మేయర్ శ్రీమతి హరి వెంకటకుమారి గారు,విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర గారు,అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం గారు,మాజీఎమ్మెల్యేలు,సమన్వయకర్తలు, డిప్యూటీ మేయర్ ,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,అనుబంధ విభాగ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు,మహిళా నాయకులు,కార్యకర్తలు,ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## స్టూడియోలు నిర్మించాలని కోరాం..

# సినీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం!

- మండలిలో సినీ పరిశ్రమపై ప్రశ్నోత్తరాలు
- చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్టూడియోల నిర్మాణంపై దృష్టి సారించాలని కోరాం
- ఏపీలో సినిమాలు తీసేందుకు చాల లోకేషన్లు ఉన్నాయి



అమరావతి మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కేవలం షుఉటింగ్ చేసి వెళ్లిపోవడం, ఆదాయం తీసుకోవటం కాకుండా.. స్టూడియోల నిర్మాణంపై దృష్టి సారించాలని కోరామన్నారు. విశాఖలో ఇప్పటికిప్పుడు సినీ ఇండస్ట్రీ తీసుకువచ్చే ప్రతిపాదన లేదని.. సినీ నిర్మాతలు, ప్రముఖులతో మాట్లాడి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఏపీలో సినిమాలు తీసేందుకు చాలా లోకేషన్లు ఉన్నాయని మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. మండలిలో విశాఖలో సినీ పరిశ్రమపై ప్రశ్నోత్తరాలు జరిగాయి. వీటిపై మంత్రి సమాధానాలు ఇచ్చారు.**

'విశాఖలో ఇప్పటికిప్పుడు సినీ ఇండస్ట్రీ తీసుకువచ్చే ప్రతిపాదన లేదు. సినీ నిర్మాతలు, ప్రముఖులతో మాట్లాడి ప్రణాళికలు రూపొందిస్తాం. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి కీలకమైన ప్రదేశం విశాఖ. సినిమాలు తీసేందుకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నాం కాబట్టి ఇక్కడ స్టూడియోలు నిర్మించాలని కోరాం. ఏపీలో సినిమాలు తీసేందుకు చాల లోకేషన్లు ఉన్నాయి. కేవలం షుఉటింగ్ చేసి వెళ్లిపోవడం, ఆదాయం తీసుకోవటం కాకుండా.. స్టూడియోల నిర్మాణంపై దృష్టి సారించాలని కోరాం. ఏపీలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. గతంలో రామానాయుడు స్టూడియో కోసం 34.44 ఎకరాలు భూమి కేటాయించారు. దానిలో కొంతభాగం 15 ఎకరాల్లో లేఅవుట్ వేసి వేరే అవసరాల కోసం వాడాలని చూశారు. ఇచ్చిన ప్రభుత్వం వేరు.. వేరే అవసరాల కోసం వాడాలని చూసిన ప్రభుత్వం వేరు' అని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

'విశాఖలో గత ప్రభుత్వాల సమయాల్లో భూకేటాయింపులు జరిగాయి. అవి ఇప్పుడు చర్చించదలుచుకోలేదు కానీ.. అక్కడ భూములు తీసుకున్న వారు స్టూడియోలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలి. భవిష్యత్తులో కాకుండా.. వెంటనే కొనసాగించే ప్రయత్నం చేయాలి' అని విపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు.

## త్వరలో సరికొత్త

# టోల్ విధానం: గడ్కరీ




దిల్లీ: జాతీయ రహదారులపై వసూలుచేస్తున్న టోల్ సుంకాల్లో మార్పులు తెచ్చి, వినియోగదారులకు సమంజసమైన రాయితీలు ఇవ్వడానికి త్వరలో కొత్త విధానాన్ని తీసుకొస్తున్నామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం రాజ్యసభలో వెల్లడించారు. రహదారుల నిర్మాణంపై ప్రభుత్వం ఎంతో భారీగా నిధులను ఖర్చు చేస్తున్నందున సుంకాల వసూలు తప్పనిసరి అన్నారు. దేశంలో నాలుగు లైన్ల రహదారుల మీదనే టోల్‌టాక్స్ వసూలు చేస్తున్నామని, రెండు లైన్ల రహదారుల మీద చేయడం లేదని గడ్కరీ వివరించారు. 2019-20లో రూ.27,503 కోట్ల టోల్ పన్నులను వసూలుచేయగా, 2023-24లో అది రూ.64,809.86 కోట్లకు పెరిగిందన్నారు. 2023-24లో 18 ఏళ్లలోపు బాలబాలికల వల్ల 11,890 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వాటిలో అత్యధికం (2,063) తమిళనాడులోనే నమోదైనట్లు గడ్కరీ చెప్పారు.

### ఉపగ్రహ ఆధారిత టోల్ పన్ను..

ఉపగ్రహాల సాయంతో ప్రధాన రహదారుల మీద సుంకాలు వసూలుచేసే వ్యవస్థపై పరిశీలనకు నియమించిన ఎపెక్స్ కమిటీ దీనిపై మరింతగా అధ్యయనం, చర్చలు జరగాల్సి ఉందని తెలిపింది. ఇందులోని భద్రతాపరమైన, వ్యక్తిగత గోప్యతాపరమైన అంశాలను లోతుగా పరిశీలించాల్సి ఉందని గడ్కరీ రాజ్యసభకు తెలిపారు. వాహనాలు టోల్ గేట్ల వద్ద ఆగనవసరం లేకుండా ఆటోమేటిగ్గా రుసుము చెల్లిస్తూ వేగంగా కదలిపోవడానికి ఉపగ్రహాలు తోడ్పడతాయి. ప్రస్తుతం భారత్ తన నావిక్ వ్యవస్థ కింద పరిమిత సంఖ్యలోనే ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రయోగించి ఉంది. అంతర్జాతీయ యంత్రాంగమైన జీఎన్ఎస్ఎస్‌లోని ఉపగ్రహాల సాయంతో ఎలక్ట్రానిక్ సుంకం వసూలు పద్ధతిని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# అరుదైన మిలిటరీ థ్రిల్లర్!

**ఒక సైనిక ప్రధానాధికారి నవల రాయటం అన్నది ప్రతిరోజూ జరిగేది కాదు. నిజానికి, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఈ 77 ఏళ్లలో ఇలా ఒకసారి మాత్రమే సంభవించింది. జనరల్ ముకుంద్ మనోజ్ నరవణే రాసిన పుస్తకాన్ని అరుదైన వాటిలో ఒకటిగా, ప్రత్యేకమైనదిగా చేస్తున్నది ఇదే. నేను ఈ పుస్తకం గురించి రాస్తున్నది కూడా దానికున్న ఈ ప్రత్యేకత కారణంగానే!**




నరవణే రాసిన ఈ నవల పేరు 'ద కంటోన్మెంట్ కాన్స్పిరసీ'. టైటిల్ కింద ఉన్న ఉపశీర్షికను బట్టి ఇదొక మిలిటరీ థ్రిల్లర్. ఇది 'లూ కరే' (గూఢచారి నవలలకు ప్రసిద్ధి చెందిన స్వర్గీయ బ్రిటిష్ రచయిత డేవిడ్ జాన్ కార్న్‌వెల్ కలం పేరు) ఒరవడిని కలిగి ఉన్నటువంటిది కాకున్నా... వేగంగా చదివిస్తూ, ముందుకు నడిపించేలా ఉంటుంది. నేనైతే, తెరిచిన పుస్తకం ముగిసే వరకు కూర్చున్న చోటు నుంచి కదల్లేదు. పేజీలు వాటంతటవే తిరిగిపోతున్నట్లుగా అనిపించింది.

ఈ కథ, కొత్తగా ఆర్మీలో చేరిన ఇద్దరు యువ అధికారుల చుట్టూ తిరుగుతుంది. ఒకరు లెఫ్టినెంట్ రోహిత్ వర్మ. ఇంకొకరు లెఫ్టినెంట్ రేణుకా ఖత్రీ. రోహిత్ మూడో తరం అధికారి. రేణుక పదాతిదళం రెజిమెంట్‌లో నియామకం పొందిన తొలి మహిళ. రోహిత్ మీద లైంగిక వేధింపుల ఆరోపణలు వస్తాయి. చాలామంది అతడు దోషి అని భావిస్తుంటారు.

రోహిత్, రేణుకలలో రేణుకే అత్యంత శక్తిమంతమైన వ్యక్తిత్వం కల ఆఫీసర్. ఒక్క దుముకుతో రోహిత్ వెనుక అండగా నిలబడి ఈ కథను ముందుకు నడిపిస్తుంది రేణుక పాత్ర. కథాంశంలో ఒక్కో ముడీ విడివడుతున్నప్పుడు రెండు హత్యలు జరుగుతాయి. ఆ హత్యలు చేసిన వ్యక్తి మొదట మీరు అనుమానించిన వ్యక్తి కాదు. ఇంతకుమించి నేను మీకు చెప్పను. అలా చెప్తే కథ తెలిసి పోతుంది.

కథా నేపథ్యం భవిష్యత్ కాలం. ఇదంతా కూడా 2026 జూన్ తర్వాత జరుగుతుంది. ఫతేపురిలోని సిఖ్ రైఫిల్స్ రెజిమెంటల్ సెంటర్‌లో కథ మొదలవుతుంది. రోహిత్, రేణుక ఓరియెంటేషన్ ట్రైనింగ్ కోసం అక్కడ ఉంటారు. కొత్తను పోగొట్టి, దిశా నిర్దేశం చేసే శిక్షణ కార్యక్రమం అది. జనరల్ నరవణే సొంత రెజిమెంట్ కూడా '7వ సిఖ్ లైట్ ఇన్‌ఫాంట్రీ' కనుక ఆయన స్వీయానుభవాలు, ప్రత్యక్ష పరిశీలన ద్వారా గ్రహించిన విషయాలు ఈ నవల రాసేందుకు తోడ్ప డ్డాయని స్పష్టంగా తెలుస్తోంది.

ఏమైనా, థ్రిల్లర్ కథలు రాయటం అంత తేలికేమీ కాదు. మొదట కథాంశం అన్నది ఉండాలి. అది ఆసక్తికరంగా ఉండాలి. మరీ ముఖ్యంగా %-% చదువుతున్న కొద్దీ అది మనల్ని లోలోతుల్లోకి లాక్కెళు తుండాలి. తర్వాత ప్రధానమైనది కథన వేగం. అది మనల్ని ముగింపు వైపు పరుగులెత్తించాలి. మహోగ్రమైనదిగా కూడా ఆ ముగింపు ఉండాలి. చివరిగా భాష. అది కుదింపుగా, ఉద్వేగభరి తంగా ఉండాలి.

సుదీర్ఘమైన తాత్విక ప్రసంగాల్లా కాకుండా, వాక్యాలు చిన్న చిన్నవిగా ఉండాలి. వీటి ద్వారా ప్రధాన పాత్రలు ఎటువంటి స్వభావం కలిగినవో మనకొక స్పష్టమైన అవగాహనను కలిగించటం అవసరం. ఇక రచయిత ఆ పాత్రల వ్యక్తిత్వాన్ని సూటిగా, పదునుగా శిల్పీకరించాలి. అంతేనా, ఏది తప్పో ఏది ఒప్పో చెప్ప గలిగేలా ఉండాలి. థ్రిల్లర్ పుస్తకాలు సాధారణంగా నీతి కథలుగా ముగుస్తాయి.

ఇవన్నీ కూడా ఈ పుస్తకంలో ఉన్నాయి. నిజానికైతే, ఇది మనం ఆర్మీ జనరల్స్ నుంచి ఆశించేది కాదు. ఈ పుస్తకంలోని వివిధ వర్ణాల ఛాయలు, వివరాల్లోని సూక్ష్మత్వం ఆహ్లాదకరమైన అబ్బురపాటును కలిగించేలా ఉన్నాయని నేను చెప్పగలను. నేను ఎంతో మంది ఆర్మీ చీఫ్‌లను కలిశాను కానీ %-% మీరు నమ్మండి %-% ఈ విధమైన సాహితీ నైపుణ్యాలను కలిగి ఉన్న ఆర్మీ చీఫ్‌ను నేనెప్పుడూ కలవలేదు.

కథలో బ్రిగేడియర్ అశోక్ మీనన్‌ది కేవలం పైపైన పాత్రే అయినప్పటికీ, ఆ రెజిమెంటల్ సెంటర్ కమాండెంట్ ఇంగ్లిషు నన్ను పడేసింది. మీనన్ మాట్లాడేటప్పుడు 'బ్లింప్' అనే ఒక ఇంగ్లిష్ కల్నల్ (కార్టూన్ క్యారక్టర్) గుర్తొచ్చారు నాకు. '%ఔఫ్త్రఘ్ ్త్రవ ఎవబషెవ%?' (ఆశ్చర్యాన్ని, గందరగోళాన్ని లేదా చికాకును వ్యక్తపరిచే యాస), '%ఖుతీఅ%' (డామిట్) వంటి పదాలు ఆయన నోటి నుండి వచ్చేవి. ఆయన ప్రసంగమంతా కూడా %తీబసఎఎ, ఎశ్రీఅస్త్రష్ట్రవతీ, ఎబస్త్రస్త్రవతీ% అనే పదాల చిలకరింపుతో ఉంటుంది. అవన్నీ తిట్లు.

జనరల్ నరవణే ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన తన పాత్ర మాట్లాడే భాషతో ఆ పాత్రకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును సృష్టించారు. కొన్నిసార్లు ఇది నాకు ఆర్థర్ కానన్ డోయల్ (రచయిత), షెర్లాక్ హెూమ్స్(కానన్ డోయల్ సృష్టించిన పాత్ర)ను కూడా గుర్తుకు తెచ్చేది. అయితే ఆర్మీ బ్రిగేడియర్‌లు నిజంగా అలా ఉంటారా? లేదా, అలా ఉండాలని పాఠకులు ఆశిస్తా రని ఈ రచయిత నమ్ముతున్నారా? ఏదైనా సరే, అది పని చేస్తుంది.

అయితే, సునిశితమైన శ్రద్ధతో సాగిన పాత్రల చిత్రీకరణ, సైనిక జీవిత స్ఫూర్తి, స్వభావాల సంగ్రహణలతో ఈ థ్రిల్లర్ పుస్తకం దోష రహితంగా ఉన్నప్పటికీ, ఇందులో నాకొక వింత లోపం మార్మికంగా అనిపించింది. బ్రిగేడియర్ మీనన్, రోహిత్‌తో మాట్లాడే సందర్భంలో రచయిత ఇలా రాశారు: "గోడవైపు చూపిస్తూ ఆయన అంటారు, 'గురునానక్ చెప్పిన ఆ మాట నీకు తెలుసా? చెడు విజయం సాధించటానికి కావలసిన ఒకే ఒకటి, మంచి మనుషులు ఏమీ చేయకపోవ టమే" అని.

నాకు తెలిసినంత వరకు ఈ మాటను 18వ శతాబ్దం నాటి బ్రిటిష్ కన్జర్వేటివ్ నాయకుడు ఎడ్మండ్ బర్క్ అన్నారని చెబు తుంటారు. అయితే ఈ మాటను అన్నది బర్క్ కాదు అని ఇటీవలి కాలంలో కొన్ని పండిత వాదనలు కూడా వినిపిస్తున్నాయి. గురు నానక్ నిజంగా అలా చెప్పారా? చెబితే ఎప్పుడు చెప్పారు? ఎక్కడ చెప్పారు?

ఈ చిన్న విషయాన్ని పక్కన పెడితే జనరల్ నరవణే తర్వాతి థ్రిల్లర్ కోసం నేను కుతూహలంతో వేచి చూస్తున్నాను. ఈ పుస్తకానికి మంచి ఆదరణ లభిస్తే, హత్యల గురించి లెఫ్టినెంట్ రేణుకా ఖత్రి చెప్పే రహస్యాలు వరుసగా వెలువడతాయని ఆయన నాతో అన్నారు. ఎవరికి తెలుసు? ఆమె మన సొంత 'మిస్ మార్పుల్' (ఆంగ్ల రచ యిత్రి అగాథా క్రిస్టీ డిటెక్టివ్ నవలల్లోని కల్పిత పాత్ర) కావచ్చు. అలా జరిగితే కనుక జనరల్ నరవణే కొత్త అగాథా క్రిస్టీ అవుతారు!




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శుక్రవారం 21 మార్చి 2025

## చర్చ జరపకుండా ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం

# ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

### బత్తుల మురళీకృష్ణ



అమలాపురం, మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ జరపకుండా ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ అన్నారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు పట్టణంలో గురువారం బత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయ్యడానికి చూపెట్టిన అత్యుత్సాహం సూపర్ సిక్స్ పథకాల అమలుపై ఎందుకు చూపెట్టడంలేదో ప్రజలందరూ గ్రహించాలన్నారు. ఈ రాష్ట్రంలో దళితులను విభజించి మాల సామాజిక వర్గాన్ని అనగద్రొక్కడమే లక్ష్యంగా అన్నీ రాజకీయ పార్టీలు కుట్ర పన్నడం దురదృష్టకరమైన విషయమని బత్తుల మురళీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు దశల వారిగా రిజర్వేషన్లు తొలగించే ప్రయత్నంలో భాగంగానే ఎస్సీ వర్గీకరణను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నెత్తిన పెట్టుకుని తెరపైకి తెచ్చాయని బత్తుల మురళీకృష్ణ తెలియచేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 2011 వ సంవత్సర జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుని ఎస్సీ వర్గీకరణ చేయ్యడం దుర్మార్గమని, తాజాగా కుల గణన చేపట్టి ఎస్సీ సామాజిక వర్గంలో ఏ ఉపకులం జనాభా ఎంతుందో తేల్చిచెప్పాలని బత్తుల మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ కులాలకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని,ప్రవేట్ కార్పొరేట్ రంగాలలో ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవడానికి మాలలందరూ న్యాయపోరాటానికి,ప్రజా పోరాటానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా బత్తుల మురళీకృష్ణ పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షనే ధ్యేయంగా దళిత చైతన్య వేదిక పని చేస్తుందని బత్తుల మురళీకృష్ణ తెలిపారు.

## 30న అమలాపురంలో మలబార్ షోరూం ప్రారంభం.

కాకినాడ (అమలాపురం ), మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రముఖ బంగారు, వజ్రాభరణాలు విక్రయ సంస్థ త్వరలో తమ వ్యాపార విస్తరణలో భాగంగా 12నూతన షోరూములను ప్రారంభించబోతోంది. అందులో భాగంగా డా.బీఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో నూతన షోరూమ్ ఈనెల 30న ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రపంచంలోనే 6వ అతిపెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా స్థానం సంపాదించి, ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ %ء% డైమండ్స్, భారతదేశంలో తమ ఉనికిని మరింత బలోపేతం చేయడానికి ఈ నెలలో 12 కొత్త షోరూమ్ లను ప్రారంభించబోతుంది. ఈ తాజా విస్తరణతో మొత్తం మలబార్ షోరూమ్ల సంఖ్య 13 దేశాలలో 391 షోరూమ్లకు పెరుగుతుంది మరియు భారతదేశ వ్యాప్తంగా 19 రాష్ట్రాలలో మలబార్ తమ ఉనికిని చాటుకుంటుంది. ముంబైలోని పన్వెల్, పూణేలోని సింహగడ్ రోడ్, ఒడిశాలోని బ్రహ్మపూర్ మరియు సౌభాగ్య నగర్, జార?ండ్ లోని ధన్బాద్, కర్ణాటకలోని హొస్పెట్, నాగర్భవి మరియు చిత్రదుర్గ, ఆంధ్రప్రదేశ్లోని నంద్యాల, అమలాపురం, మచిలీపట్నం, ఉత్తర్ ప్రదేశ్ లోని వారణాసి ప్రాంతాల్లో ఈ కొత్త షోరూములు ప్రారంభించబడుతున్నాయి. మలబార్ గ్రూప్ కొత్త విస్తరణలో భాగంగా రూ.600 కోట్లు పెట్టుబడిపెట్టగా, ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ హోదాల్లో 406 మంది ఉద్యోగులను నియమించుకుంది. 2025 సంవత్సరంలో కొత్తగా 60 మలబార్ గోల్డ్ %ء% డైమండ్స్ షోరూమ్లలను ప్రారంభించాలని యోచిస్తోంది. 2025 ఏప్రిల్ నెలలో, మిడిల్ ఈస్ట్, యూకే మరియు కెనడా దేశాలలో మలబార్ గ్రూప్ 5 కొత్త షోరూమ్ లను ప్రారంభించబోతుంది. ప్రముఖ నటుడు మరియు మలబార్ బ్రాండ్ అంబాసిడర్ జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి వినియోగదారుల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ %ء% డైమండ్స్ విస్తరణ గురించి మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ “ప్రపంచ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ ఉనికిని విస్తరించడం ద్వారా ఎక్కువ మంది వినియోగదారులకు నాణ్యతతో కూడిన మరియు పారదర్శక వ్యాపార పద్ధతులను అందించడం వంటి విస్తృత దృక్పథంతో విస్తరణ ప్రణాళిక ఉంటుందన్నారు.

## 10 వేలు ఆర్థిక సహాయం అందించిన శశి కిరణ్



మలికిపురం, మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తనదైన శైలిలో అనేక కుటుంబాలకి ఆర్థిక సహాయం చేసి పలువురి ప్రశంసలు పొందుతున్నారు. ఖత్తార్ దేశంలో ఉంటూ సొంత ప్రాంతమైన రాజోలు నియోజకవర్గం,ఉమ్మడి రాష్ట్రాల్లో అనేక కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఖతార్ వైఎస్ఆర్సిపి కన్వీనర్ దొండపాటి శశికరణ్. సఖినేటిపల్లి మండలం మొక్కతోట లో మేడిది నవీన్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకుంటున్నారు. ఈ విషయం స్నేహితుల ద్వారా తెలుసుకొన్న ఖతార్ వై ఎస్ ఆర్ సిపి కన్వీనర్ దొండపాటి శశికిరణ్ వారి తల్లి సఖినేటిపల్లి జడ్పీటీసీ సభ్యురాలు దొండపాటి అన్నపూర్ణ చేతుల మీదుగా వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దొండపాటి పూర్ణప్రకాష్ బాధితుని బంధువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొండపాటి శశికిరణ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకంతో

# పర్యావరణానికి ముప్పు ..

### కమిషనర్ రెడ్డి



భీమవరం మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్లాస్టిక్ వాడకం ద్వారా పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, క్యాన్సర్ వ్యాధి కారకాలైన ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి అన్నారు. ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ, అవగాహన సదస్సు, గుడ్డ బ్యాగులు పంపిణీ కార్యక్రమన్ని నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు భూపతిరాజు సత్యనారాయణ రాజు, అధ్యక్షులు గ్రంధి కుమార వెంకటేశ్వర ప్రసాద్, సంఘ సేవకులు అల్లు శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, సంఘాల సహకారంతో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే నష్టాలను తెలియ చేస్తున్నామని అన్నారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో 100 మందికి గుడ్డ సంచులను పంపిణీ చేశారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు డికె పుల్లంరాజు, కార్యదర్శి డి శ్రీధర్ రాజు, కోశాధికారి పి పీటర్, గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు), అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల భీమరాజు, దాట్ల సూర్యనారాయణ రాజు, పెన్మెత్స రాజు, యాస ఆంజనేయులు, కొల్లా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత తీర ప్రాంతలతోనే సంపన్న భారతదేశం

## ప్రజలకు అవగాహన కల్పిస్తూ సి.ఐ.ఎస్.ఎఫ్ సైకిల్ ర్యాలీ - అమలాపురంలో ఘన స్వాగతం





అమలాపురం, మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తీరప్రాంతాల్లో జాతీయ భద్రత గురించి అవగాహన పెంచడంతో పాటు మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, పేలుడు పదార్థాల అక్రమ రవాణా వల్ల కలిగే ముప్పును ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాల ( సి.ఐ.ఎస్.ఎఫ్ ) ఆధ్వర్యంలో “సురక్షిత తీరాలు సంపన్న భారతదేశం” అనే స్ఫూర్తిదాయకమైన ఇతి వృత్తంతో సైక్లోథాన్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు దళ డిప్యూటీ కమాండర్ వి.కె.ప్రభాకర్ తెలిపారు. మార్చి 7వ తేదీన పశ్చిమ బెంగాల్ లోని బక్కలిలో ప్రారంభమైన సెంట్రల్ ఇండస్ట్రీస్ సెక్యూరిటీ ఫోర్స్ సైక్లోథాన్ ( సైకిల్ ర్యాలీ ) బుధవారం సాయంత్రం అమలాపురం గడియారపు స్థంభం జంక్షన్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా సైక్లోథాన్ సభ్యులకు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆర్మీ థీమ్, దేశ భక్తి గీతాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా దళ డిప్యూటీ కమాండర్ ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం 56వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా మొట్ట మొదటి సారిగా గ్రేట్ ఇండియన్ కోస్టల్ సైక్లోథాన్ ను ప్రారంభించామన్నారు. అసిస్టెంట్ కమాండర్ ఏ.కే.సింగ్ మాట్లాడుతూ అంకిత భావంతో కూడిన సైక్లిస్టులతో 25 రోజులపాటు 11 రాష్ట్రాల మీదుగా కఠినమైన ప్రయాణాన్ని చేపట్టామన్నారు. మార్చి 7వ తేదీన ప్రారంభమైన ఈ సైక్లోథాన్ పశ్చిమ తీరంలోని గుజరాత్ లఖ్పత్, తూర్పు తీరంలోని పశ్చిమ బెంగాల్ లోని బక్కలి, ముంబై, గోవా, మంగళూరు, కొచ్చి, హల్దియా, కోణార్క్, వైజాగ్, చెన్నై పాండిచ్చేరి వంటి కీలక తీర నగరాలను దాటుకుని ఆంధ్రప్రదేశ్ చేరుకుందని చెప్పారు. మార్చి 31వ తేదీన కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక చిహ్నం వద్ద సైక్లోథాన్ ర్యాలీ ముగుస్తుందన్నారు. అసిస్టెంట్ కమాండర్ ఎస్.కే.సప్తపది మాట్లాడుతూ మార్గమధ్యలో సీ.ఐ.ఎస్.ఎఫ్ బృందాలు, పాఠశాల విద్యార్థులు, ఎన్.సి.సి గ్రూపుల ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అంతా భాగస్వాములు కావాలని కోరారు. భద్రతా దళాలను గౌరవించడానికి భారతదేశ తీర ప్రాంత నిఘాను బలోపేతం చేయడానికి, సురక్షితమైన, బలమైన మరింత సంపన్నమైన భారతదేశాన్ని నిర్మించే కృషి ఒక ఉద్యమంలా జరుగుతోందన్నారు. జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు మాట్లాడుతూ సముద్ర మార్గం గుండా ఉగ్రవాదులు భారతదేశంలో ప్రవేశించకుండా అడ్డుకునేందుకు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు ఆ దిశగా తీర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా కలకత్తా నుంచి కన్యాకుమారి వరకు కేంద్ర పారిశ్రామిక భద్రత దళాల సైకిల్ ర్యాలీ జరుగుతోందని తెలిపారు. మార్గ మధ్యలో యువత మాదక ద్రవ్యాలకు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉజ్వల భవిష్యత్తును పొందే విధంగా చైతన్యం కల్పిస్తూ అవగాహనను పెంపొందించడం సంతోషదాయకమన్నారు. గతంలో సముద్ర మార్గం ద్వారానే ఉగ్రవాదులు భారతదేశంలో చొరబడి పార్లమెంటుపై దాడి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.వి.వి.ఆర్.రాజు, సైక్లోథాన్ కమాండర్ సభ్యులు శ్రీనివాస్, శ్రీకర్ లోహియా, మాజీ సైనికులు కటకం పూర్ణ చంద్రరావు, వీరనారీలు అమ్మన్నమ్మ, వంజరాపు లక్ష్మి, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నటభూషణ్ శోభన్ బాబు వర్ధంతి



రాజమహేంద్రవరం మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అందాల నటులు నటభూషణ్ శోభన్ బాబు 17వ వర్ధంతిని పురస్కరించుకుని శోభన్ బాబు సేవా సమితి రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో గురువారం గోదావరి బండ్ రోడ్ లో ఉన్న శోభన్ బాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా హాజరైన సేవా సమితి గౌరవ అధ్యక్షులు అల్లు బాబీ మాట్లాడుతూ గత పదిహేడు సంవత్సరాలుగా వర్ధంతికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాజమండ్రి అభిమానులను అభినందించారు. నేటికీ ఇంతటి అభిమానం చూపుతున్నారంటే ఆయన తెలుగు సినిమా ఉన్నంతకాలం తెలుగు ప్రజల హృదయాలలో తమ విలక్షణమైన నటనతో సుస్థిరమయిన స్థానం సంపాదించుకున్నందుకేనని అన్నారు,ఆయన మా అభిమానులందరికీ ఒక క్రమశిక్షణ అలవాటు చేసి మార్గదర్శిగా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి మహా అన్నదాన కార్యక్రమం చేసారు. అనంతరం గౌతమి జీవకారుణ్య సంఘం లోని చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు కొనగళ్ల శ్రీనివాస్ కుమార్,కార్యదర్శి పూడి శ్రీనివాస్,గౌరవ సలహాదారులు యనమల రంగబాబు, బళ్ళా శ్రీనివాస్, కే ఆనంద్,ఎస్ఎన్ రావు,,సోగ్గాడు ప్రసాద్,బట్టిప్రోలు శ్రీనివాస్(భీమవరం), ఏ అన్నవరం,ఆర్వీబీఎస్ శర్మ,, కె ప్రసాద్, వీబీ శంకర కుమార్, పీ శివ కేశవ శర్మ, ఎమ్ ప్రకాష్, డి శేషు,జి సింహాచలం, కేఎస్ ప్రకాశరావు,వి న్యూటన్ బాబు, టి వెంకటేష్, ఎమ్ సూర్యనారాయణ, శీలం అప్పారావు, మొతికి సత్యనారాయణ, స్వాతి ప్రకాష్,హైదరాబాద్ మహిళ విభాగంఅధ్యక్షురాలు బత్తుల వరలక్ష్మి, వైజాగ్ సంఘ సేవకులు నందవరపు సోములు,జె త్రినాథ్,ఏలూరు,తణుకు, కాకినాడ,భీమవరం,అమలాపురం, వైజాగ్ శోభన్ బాబు సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్ షిప్ సాధించిన

# రావులపాలెం విద్యార్థులు



రావులపాలెం, మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాజమండ్రి ఐ.ఏ.సి.ఇ బ్యాంక్ కోచింగ్ కాంపిటేటివ్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెరిట్ స్కాలర్ షిప్ పోటీ పరీక్షలో రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి నగదు బహుమతులు సాధించారు. బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వై.సూర్య వెంకటకృష్ణ, వి.లక్ష్మణస్వామి, ఎం.వెంకన్నబాబు కళాశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలు సాధించి రూ.30,000, రూ.22,000, రూ.15,000 నగదు బహుమతులు గెలుపొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. జే.కే.సి కోఆర్డినేటర్ కె.రజిని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ఎన్.ఎస్.ఎస్.అధికారి ఎస్.అరుణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపకులు సుభాషిని, బి.పి.యన్ రెడ్డి, రజిని, సిద్ధార్థ, సుందర్ రామిరెడ్డి అభినందించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
అమలాపురం
మార్చి 21,
శుక్రవారం 2025
5

# ముఖ్యమంత్రి దయార్ద్ర హృదయానికి
# కృతజ్ఞతలు తెలిపిన బాధిత మహిళ

- రాష్ట్ర ముఖ్యమంత్రి తణుకు పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీకై పరుగులు పెట్టిన అధికారులు.
- ఫోటో ఆధారంగా రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తణుకు చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రతి ఇల్లు జల్లెడ పట్టి బాధితురాలని వెతికి పట్టుకున్న వైనం.
- ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఒక లక్ష రూపాయలు బాధిత మహిళకు అందజేత...
- ఏసమ్మ బాధకు ఉపశమనం .. ఒక లక్ష రూపాయలు చెక్కును సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి అందుచేత.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో మార్చి 15న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సభ అనంతరం ప్రధానంగా తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన నందివాడ ఏసమ్మ ఆమె కుమారుడుతో కలిసి కొడుకు వాస్తవ పరిస్థితిని చూపిస్తూ, నా కుమారుడు మానసిక వికలాంగత్వంతో సరిగ్గా నడవలేని, మాట్లాడలేని, ఏ విషయం తెలియ చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడని, 17 సంవత్సరాలుగా బిడ్డను సాకడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, 14 సంవత్సరాల క్రితమే భర్తను కూడా కోల్పోయానని ముఖ్యమంత్రి వద్ద బోరున విలపిస్తూ కన్నీటి పర్యాంతమైంది. కనీసం వికలాంగుల పెన్షన్ అయినా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని నోటి మాటగ మాత్రమే కోరడం జరిగింది. సీఎం చర్యలు తీసుకుంటాను అని ఆమెకు బదులు ఇవ్వడం, సభ ముగిసిపోవడంతో అందరూ వెళ్లిపోవడం జరిగింది. ఆమె ఎదుర్కొంటున్న ప్రత్యేక పరిస్థితులను గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ ఒక లక్ష రూపాయలు వారి బిడ్డ పేరున డిపాజిట్ చేసేందుకు సీఎంఆర్ఎఫ్ నిధులు నుండి మంజూరు చేయాలని ఆదేశించడం జరిగింది. సదరు మహిళ ఏ విధమైన దరఖాస్తు అంద చేయకపోవడంతో ఆమె వివరాలు ఏమీ లేక, ఆమె ఫోటో ఆధారంగా ఆచూకీ తెలుసుకోవడానికి పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది రెండు రోజులు చుట్టుపక్కల గ్రామాలన్నీ జల్లెడ పట్టి ఎట్టకేలకు సదన మహిళ ఆచూకీ కనుగొనడం జరిగింది. ఆమెకు, ఆమె బిడ్డకు సహాయకంగా విఆర్ఏను జత చేసి భీమవరం కలెక్టరేట్ కు తీసుకొచ్చి ఒక లక్ష రూపాయల చెక్కును గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా అందజేసి, చెక్కను డిపాజిట్ చేసి పాస్ బుక్ ను అందజేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా తహసిల్దార్ ను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత మహిళ నందివాడ ఏసమ్మ మాట్లాడుతూ నాకు ఇద్దరు పిల్లలు అని నా భర్త 2011లో కామెర్లు కారణంగా చనిపోయారని అప్పటినుండి ఇళ్లల్లో పని చేసుకుంటూ దివ్యంగుడైన నా కుమారుడితో జీవిస్తున్నానని, నాకు వితంతు పెన్షన్ గాని, నా కుమారునికి వికలాంగ పెన్షన్ గాని మంజూరు కాలేదని, నివాసానికి ఇల్లు కూడా లేదని జిల్లా కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేయగా పెన్షన్ మంజూరుకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటామని, ఇళ్ల స్థలం కేటాయించి గృహ నిర్మాణం చేయడానికి కూడా చర్యలు తీసుకుంటామని తెలుపుతూ తహసిల్దార్ ను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా నందివాడ ఏసమ్మ మాట్లాడుతూ సీఎంగారు దయార్ద్ర హృదయంతో చేసిన సహాయం ఎన్నటికీ మరువలేనిదని, ఇంత మొత్తం నేను చూసింది కూడా లేదని, నేను కేవలం నా కుమారుడి పెన్షన్ మంజూరు కోసం మాత్రమే ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగిందని, ఒక లక్ష రూపాయలు కూడా అందజేయడం నా జీవితంలో ఊహించలేనిదని, నా కుమారుడిని ఎలా సాకాలో, నేను లేని రోజున నా కుమారుని పరిస్థితి ఏమిటో అని ఎల్లప్పుడూ మదన పడుతూ ఉండేదాన్ని అని, నేటితో నా భారం అంతా ముఖ్యమంత్రి చేసిన సహాయంతో తొలగిపోయిందని చాలా సంతోషాన్ని, కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. చెక్కును అందజేస్తున్న సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, తాడేపల్లిగూడెం ఆర్డీవో కతిబ్ కౌసర్ భానో, తణుకు తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, వీఆర్ఏ వున్నారు.

## 5 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ వివరాలు నమోదు పూర్తిచేయాలి.

### జిల్లాస్థాయి ఆధార్ మోనాటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ఏలూరు మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జిల్లాలో 5 సంవత్సరాల లోపు పిల్లల ఆధార్ వివరాలు నమోదును పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఆధార్ మోనాటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆధార్ ఎన్ రోల్ మెంట్, ఆధార్ బయోమెట్రిక్, అప్ డేట్ అంశాలపై సమీక్షించారు. ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 5 సంవత్సరాలోపు మరియు 15-17 వయస్సు ఉన్న విద్యార్ధులకు ఆధార్ బయోమెట్రిక్ నవీకరణల అవసరాన్ని నొక్కిచెప్పారు. నీట్, జెఈఈ వంటి జాతీయ



ప్రవేశ పరీక్షల్లో సజావుగా నవీకరణ ఉండేలా, సమస్యలను నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై దృష్టిసారించాలన్నారు. గడిచిన 30 రోజుల్లో జిల్లా పరిధిలో 57,481 ఆధార్ కార్డుల నమోదు ప్రక్రియ జరిగిందన్నారు. ఆధార్ నవీకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో, అనాధ శరణాయాల్లో ఉన్న పిల్లల ఆధార్ ఎన్ రోల్ మెంట్ లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంపై ఐసిడిఎస్ పిడి సంబంధిత వివరాలను ఉదయ్ సంస్థ అధికారులకు అందజేయాలన్నారు. సరైన ఆధార్ గుర్తించడంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలియజేసే వివరాలను కరపత్రాల రూపంలో ప్రచురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఉదయ్ సంస్థ అసిస్టెంట్ మేనేజరు జి. గిరిధర్, జెడ్పి సిఇఓ భీమేశ్వరరావు , ఎల్డిఎం డి. నీలాద్రి, ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డ్వామా పిడి సుబ్బారావు, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి.శారద ,ఆర్.ఐ.ఓ. యోహాన్, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



ఏలూరు మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గ్రామ, వార్డు సచివాలయాల రేసనలైజేషన్ పేరుతో జరుగుతున్న క్లస్టర్ విధానం వల్ల రెండు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్గా చేయడం జరుగుతుంది. ఒక రెవెన్యూ విలేజ్లో ఉన్న సచివాలయాన్ని, మరొక రెవిన్యూ విలేజ్లో ఉన్న సచివాలయాలని కలిపి ఒక క్లస్టర్గాచేయడం జరుగుతుంది అని మరియు ఒక సచివాలయానికి మరొక సచివాలయానికి సుమారు 6 నుండి 8, కిలోమీటర్ల దూరం, మరియు ఏజెన్సీలో 10 నుండి 15 కిలోమీటర్లు దూరం ఉన్న రెండు సచివాలయాలను, రెండు రెవిన్యూ గ్రామాలను కలిపి క్లస్టర్గాచేయడం వల్ల అనేక రకమైన ఇబ్బందులు కలుగును. మరియు ఈ క్లస్టర్విధానం చేసేటప్పుడు రెవిన్యూ డిపార్ట్మెంట్ అధికారులను పరిగణలోకి తీసుకోకుండా, కేవలం జి.ఎస్ .డబ్ల్యూ.ఎస్. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రూరల్మండలాల్లో ఎంపీడీవోలు, అర్బన్, మున్సిపాలిటీలో, మున్సిపల్కమిషనర్లు ద్వారా ఏపీ పోర్టల్లో ఈక్లస్టర్మ్యాపింగ్చేయడం జరిగింది. రూరల్లో భూవిస్తీర్ణం, రెవిన్యూ విలేజ్, ప్రాతిపదికన తీసుకోకుండా చేయడం వల్ల అనేక ఇబ్బందులు రెవెన్యూ సేవలు పూర్తిగా సమర్ధవంతంగా నిర్వహించడానికి వీలుపడదు, అర్బన్, మున్సిపాలిటీలోలో భూ విస్తీర్ణం ఉండదు కాబట్టి, అక్కడ రెండు మూడు సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్చేసిన అక్కడ పెద్దగా సమస్యలు ఉండకపోవచ్చును, రూరల్ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న విధానం ప్రకారం ప్రతి సచివాలయానికి ఒక వీఆర్వో ఉండేలాగా నిర్ణయం ఆప్రకారం ఒక రెవిన్యూ విలేజ్ కు ఒక విఆర్ఓమాత్రం భూవిస్తీర్ణంకు సంబంధించిన అనేక సమస్యలు ఉంటాయి. కనుక వెంటనే ఈవిషయం పె ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రస్తుతం ఉన్న విధానం ప్రకారం సచివాలయానికి ఒక విఆర్ఓ ఉండేలాగా నిర్ణయం తీసుకోవాలి, లేకపోతే భూవిస్తీర్ణం ప్రకారం గతంల ఉన్న ఒక రెవిన్యూ విలేజ్కి ఒక విఆర్వో ఉండేలాగా చర్యలు తీసుకోవాలనికోరుచున్నాము. గతంలో భూ విస్తీర్ణం ప్రకారం రెవెన్యూ విలేజ్లుగా విభజించడంజరిగింది. ఆప్రకారం ఒక రెవిన్యూ విలేజ్కి ఒక వి ఆర్ ఓ ఉండేవారు అందువలన రెవిన్యూ రికార్డులు, రెవెన్యూ సర్వీసులు, సేవలు, పూర్తిగా గ్రామ రెవెన్యూ కార్యాలయాలు ద్వారా సమర్ధవంతంగా నిర్వహించేవారు. ఆవిధంగా రెవిన్యూ కార్యాలయాల ద్వారా వీ ఆర్వోలు కేవలం రెవెన్యూ విధులు మాత్రమే నిర్వహించేలాగా ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు నివేదిక ద్వారా తెలియచేసారు. ప్రస్తుతం జరుగుతున్న క్లస్టర్విధానంవల్ల రాష్ట్రంలో పనిచేస్తున్న సుమారు 7500 మంది క్యాడరెం తగ్గిపోతుంది. అందువలన మిగిలిన 7500 మంది ఆర్వో లను ఏ ప్రాతిపదికన ఎవరిని మండలాలనుండి, మున్సిపాలిటీలనుండి, తీసుకుంటారు, వీరందరికీ ప్రమోషన్లు కల్పిస్తారా, లేక మాతృశాఖలో విలీనంచేస్తార, వీరినిపిలిచి ఏమైనా ఆప్షన్ అడుగుతారా, ముందుగా స్పష్టత ఇచ్చి అర్హులైన గ్రేడ్1, వీఆర్వోలు అందరికీ సీనియార్టీ ప్రకారం సీనియర్ అసిస్టెంట్పోస్టులు, గ్రేడ్2, వీఆర్వోలకు జూనియర్ అసిస్టెంట్ప్రమోషన్లు కల్పించిన తర్వాతే రేషనలైజేషన్ప్రక్రియలో ఒక సచివాలయనకి ఒక వీఆర్వో ఉండేలాగా, లేదా ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక విఆర్ ఉండేలాగా, రెవెన్యూ కార్యాలయల ద్వారా పని చేసేలాగా నిర్ణయం తీసుకోవాలని కోరుచున్నాము. ఇప్పటికే విఆర్వోలు అనేక ఇబ్బందులకు గురై ఇతర శాఖ వారి పనులు సర్వేలతో ఇబ్బందిపడుతుంటే ఇప్పుడు మరలా క్లస్టర్ విధానం పేరుతో రెండు సచివాలయాలకు ఒక విఆర్ ను నియమిస్తే రెవెన్యూ సేవలు పూర్తిగా కుంటుపడతాయి, అందువలన ఇప్పటి వరకువరకు ఉన్న విధానాన్ని కొనసాగించాలని తెలియచేసారు.

క్యాడర్ తగ్గిపోవడం వలన భవిష్యత్తులో ప్రమోషన్లు కోసం ఎదురుచూస్తున్న అర్హులైన వీఆర్ఎలకు కూడా తీవ్ర నష్టం జరుగుతుంది. కావున అర్హులైన వీఆర్ఎలకు ప్రమోషన్లు కల్పించి క్యాడరెం తగ్గకుండా చూడాలని తెలియచేసారు.

విఆర్ఓలకు షోకాజ్నో టీసులు, మెమోలు ఇచ్చి సస్పెండ్చేస్తామని చెబుతున్నారు. ఈవిషయంపై కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎవరైనా క్రింది స్థాయిలో తప్పు చేస్తే, ఎవరైనా నేరుగా ఫిర్యాదు చేస్తే వారిపైన చర్యలు తీసుకోవాలి, కానీ, ఐవిఆర్ఎస్, ఫోన్కాలో చర్యలు తీసుకోవడం వీఆర్వోలు మనోభావాలు దెబ్బతినేలాగా ఉన్న ఈఐవీఆర్ఎస్వి విధానం పై ప్రభుత్వానికి తమ ద్వారా తెలియజేయాలని కోరారు

ఈ మధ్య కాలంలో రెవెన్యూ సేవలు విషయంలో రైతులు, ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందట్లేదు అని దానంతటకీ కారణం వీఆర్వోలనుబాధ్యులుగా చూపిస్తున్నారు. కావున మాగ్రామ రెవెన్యూ అధికారుల సంఘం. తరపున ప్రభుత్వానికి మేము పని చేసే కార్యాలయంలో మాకు కంప్యూటర్సిస్టం, మౌలికవసతులు, కల్పించి మాగ్రామ రెవెన్యూ అధికారులకు ఈఆఫీస్ద్వారానే అన్ని ఫైల్స్ తహసిల్దార్ కార్యాలయాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆవిధానాన్ని తీసుకువస్తే ప్రభుత్వానికి పూర్తిగా ఎవరి స్థాయిలో ఫైల్స్ పెండింగ్లో ఉన్నాయని విషయం తెలుస్తుంది. అందువలన ప్రభుత్వానికి ప్రభుత్వ ఉన్నతాధికారులకు తమద్వారా తెలియజేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్ ఏ ఎస్ ఆర్ మూర్తి, జిల్లా కోశాధికారి డి రవి కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వి సుబ్బారావు మరియు వీఆర్వో లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల నివారణే లక్ష్యం.




నార్కోటిక్ కో-ఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్.

ఏలూరు మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మత్తుజి పదార్ధాల నివారణే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. గురువారం ఏలూరు కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నార్కోటిక్ కో-ఆర్డినేషన్ సమావేశంలో ఎస్పీ కెపిఎస్ కిషోర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారి కె. రత్నప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. డ్రగ్స్ నివారణ, సహాయం కొరకు టోల్ ఫ్రీ నెం..1972 విస్తృత ప్రచారానికి సంబంధించి ప్రచురించిన స్టిక్కర్లను, కరపత్రాలను, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి నిర్మూలనకు వచ్చే విద్యా సంవత్సరం నాటికి యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్(ఈగిల్ క్లబ్బులు) అన్ని విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఒక ఉపాధ్యాయుని కో-ఆర్డినేటర్ గా , మంచి ఉత్సాహం చూపే పిల్లలను క్లబ్ సభ్యులుగా నియమించాలని సూచించారు. ప్రతి విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. డ్రగ్స్ నివారణ, ఫిర్యాదులు చేసేందుకు మరియు సహాయం కొరకు నెం..1972 టోల్ ఫ్రీ నెంబరుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. డివిజన్, మండల స్థాయిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు నిర్వహించే కార్యక్రమాల వివరాలను సంబంధిత ఆర్డిఓ, తహశీల్దార్లు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో డి-అడిక్షన్, నిషాముక్తి భారత్ అభియాన్, డి-అడిక్షన్ సెంటర్ల నిర్వహణలపై కూడా సమీక్షించారు. జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసే ఈగిల్ క్లబ్బుల అన్నింటికి కలిపి వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సమీపంలో ఉండే బడ్డీల్లో సిగిరెట్లు, తదితరాల అమ్మకాలను గుర్తించిన, మద్యం సేవించి పబ్లిక్ ప్రదేశాల్లో ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రజా భద్రతను దృష్టిలో పెట్టుకుని పాఠశాలకు 100 మీటర్ల పరిధిలో ఏవైనా మద్యం దుకాణాలు ఉంటే సమాచారం అందించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లాలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై విద్యా సంస్థలతోపాటు పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాదకద్రవ్య దుర్వినియోగ బాధితులకు చట్టపరమైన సేవలు, మాదకద్రవ్య ముప్పు నిర్మూలనకు సంబంధించి త్వరలో ముసాయిదా వెలువడనున్నదని తెలిపారు. సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనరు బి. శ్రీలత, డిఎఫ్ఓ శుభమ్, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనరు కె.వి.ఎన్. ప్రభుకుమార్, జిల్లా మద్య నిషేద అబార్కి అధికారి ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, జెడ్పి సిఇఓ భీమేశ్వరరావు, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిఐఇవో ప్రభాకరరావు, ఆర్ఐఓ యోహాన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి రామ్ కుమార్, కమిటీ సభ్యులు మల్లిపూడి కనకదుర్గాదేవి పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు

### జిల్లా కలెక్టర్ -కె.వెట్రిసెల్వి




ఏలూరు మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రానున్న వేసవిలో జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడైనా త్రాగునీటి సమస్య తలెత్తితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం వేసవిలో త్రాగునీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో ఆయా గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వేసవిలో త్రాగునీటి సరఫరాపై వారం రోజులలోగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని, మండలస్థాయి అధికారులు త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కాలువలకు నీటిని నిలిపివేసే లోగా జిల్లాలోని అన్ని గ్రామాలలోని త్రాగునీటి వనరులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని, బోర్ వెల్స్ పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, అవసరమైన వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేందుకు రక్షిత త్రాగునీటి పథకాలలోని ఫిల్టర్ బెడ్స్ కు మరమ్మత్తులు చేయించాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా పురోగతిలో ఉన్న 325 పనులతో పాటు, ఇంకా ప్రారంభించని 108 పనులను కూడా దశలవారీగా చేపట్టి జూన్ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ అందించే కార్యక్రమంలో భాగంగా మొత్తం 4 లక్షల 74 వేల 978 గృహాలకు గాను, 4 లక్షల 6 వేల 14 గృహాలకు కుళాయి కనెక్షన్ అందించడం జరిగిందని, మిగిలిన గృహాలకు కూడా నిర్దేశించిన సమయంలోగా కుళాయి కనెక్షన్లు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, ఐటిడిఏ కె. రాములు నాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇరిగేషన్ ఎస్ఈ లు జి. త్రినాథ బాబు, పి . నాగార్జునరావు, డిపిఓ అనురాధ, ఐ సి డి ఎస్. పీడీ శారద, డిఎంహెచ్ఓ డా. మాలిని, డ్వామా పీడీ కే.వి. సుబ్బారావు, భూగర్భ జలశాఖ డిడి పి .ఎస్. విజయ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

## తెలుగు ఇండస్ట్రీలో ఎవర్ గ్రీన్
# సోగ్గాడు శోభన్ బాబు

### కుటుంబ కథ చిత్రాల కథ నాయకుడు శోభన్ బాబు .. భట్టిప్రోలు

భీమవరం మార్చి 20 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):




తెలుగు ఇండస్ట్రీలో ఎవర్ గ్రీన్ సోగ్గాడు శోభన్ బాబు అని అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి కన్వీనర్ భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. నటభూషణ్ శోభన్ బాబు17వ వర్ధంతి కార్యక్రమాన్ని అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా శోభన్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భట్టిప్రోలు మాట్లాడుతూ అందాల నటుడు, కరుణా సముద్రుడు శోభన్ బాబు అని, కుటుంబ కథ చిత్రాలకు కథ నాయకుడిగా శోభన్ బాబు నటన ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని, ఇప్పటికీ ఆయనంటే పడి చచ్చిపోయే అభిమానులున్నారు. భీమవరంలో సేవా సమితి ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. బొండా రాంబాబు, కారుమూరి భాస్కరరావు, అడ్డాల సత్యనారాయణ, కంచర్ల భాస్కరరావు గుప్తా, పెదపాటి రాజబాబు, లోయ వేణు బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు

## 26 మంది మావోయిస్టుల మృతి



**ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పులతో దద్దరిల్లుతోంది. ఒకేరోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా అమరుడైనట్లు అధికారులు వెల్లడించారు.**

బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలో 22 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. బీజాపూర్ ఎదురుకాల్పుల్లో ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు.

ఇక, ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇక్కడ డీఆర్‌జీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. రెండు జిల్లాల్లోనూ ప్రస్తుతం యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతోంది. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

---

## అలాంటి టీ షర్టులు ధరించి

# సభకు రావొద్దు

### స్పీకర్ ఓం బిర్లా



**ముంబయి: ప్రతిపక్ష పార్టీ ఎంపీలు నినాదాలు రాసి ఉన్న టీ షర్టులు ధరించి లోక్‌సభకు రావడంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఇది పార్లమెంటరీ నియమాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. అనంతరం సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.**


'నిబంధనలు, విధానాలతో సభలు నిర్వహిస్తారు. సభ్యులు హుందాగా వ్యవహరించి సభ గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, ప్రతిపక్ష పార్టీలోని కొంతమంది ఎంపీలు నిబంధనలు పాటించడం లేదు. ఇది సరైనది కాదు. ఎంత పెద్ద నాయకుడైనా సభ గౌరవాన్ని తగ్గించే ఇలాంటి దుస్తులు ధరించడం ఆమోదయోగ్యం కాదు' అని ఓం బిర్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభను మధ్యాహ్నానికి వాయిదా వేస్తూ.. సభ్యులు బయటకు వెళ్లి దుస్తులు మార్చుకుని రావాలని సూచించారు.

నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపా, తమిళనాడులోని డీఎంకేల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో గురువారం డీఎంకే సభ్యులు నినాదాలు రాసి ఉన్న టీషర్టులు ధరించి పార్లమెంటుకు వచ్చారు. 'పునర్విభజన న్యాయబద్ధంగా జరగాలి. తమిళనాడు పోరాడుతుంది. తమిళనాడు గెలుస్తుంది' అనే నినాదాలు టీ షర్టులపై రాసి ఉన్నాయి. దీనిపై పార్లమెంటు వెలుపల నిరసనలు తెలిపారు. లోక్‌సభలోనూ ఇదే అంశాన్ని లేవనెత్తేందుకు ప్రయత్నించారు.

---

## కేంద్రం ప్రభుత్వంపై

# మస్క్ 'ఎక్స్' దావా..!



**ఇంటర్నెట్‌డెస్క్: ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని సోషల్ మీడియా 'ఎక్స్' భారత ప్రభుత్వంపై దావా వేసింది. ఈ మేరకు కర్ణాటక హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. చట్టవిరుద్ధంగా కంటెంట్‌ను నియంత్రిస్తోందని, ఏకపక్షంగా సెన్సార్‌షిప్‌నకు పాల్పడుతోందని కేంద్రంపై ఆరోపణలు చేసింది.**

ఐటీ చట్టం, సహ్యోగ్ పోర్టల్ నిబంధనలు తమకున్న చట్టబద్ధమైన రక్షణలను ఉల్లంఘించేలా ఉన్నాయని, ఇది తమపై అనధికారికంగా సెన్సార్ చేయడం కిందికే వస్తుందని ఎక్స్ సంస్థ తన పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం ఐటీ చట్టంలోని సెక్షన్ 79(3)(b)ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించింది. ఐటీ చట్టం ప్రకారం.. బ్లాక్ చేసిన కంటెంట్‌ను తొలగించకపోతే, ఎక్స్ తన చట్టబద్ధమైన రక్షణ కోల్పోయే అవకాశం ఉంటుంది. అయితే ఈ సెక్షన్ కింద కంటెంట్ బ్లాక్ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వలేదని ఎక్స్ వాదిస్తోంది. సెక్షన్ 69Aని పక్కదారి పట్టించడానికి అధికారులు ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొంది.

దేశంలో అల్లర్లు, ఘర్షణలకు కారణమయ్యే పోస్టులు, పూర్తి వివరాలు లేకుండా సృష్టించిన ఖాతాలపై నియంత్రణ విధించేందుకు సెక్షన్ 69-ఎ ప్రకారం కేంద్రానికి అధికారం ఉంటుంది. అదేసమయంలో సెక్షన్ 79(3)(b) స్పష్టమైన నియమాలు, తనిఖీలు లేకుండా అధికారులు సమాచారాన్ని బ్లాక్ చేయడానికి అధికారులు అనుమతి ఇస్తున్నారని తన పిటిషన్‌లో ప్రస్తావించిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇది విస్తృతమైన సెన్సార్‌షిప్‌నకు దారితీస్తోందని విమర్శలు చేసింది. ఈ దావాపై కేంద్ర ప్రభుత్వవర్గాల నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వం చట్టాన్ని అనుసరించి ముందుకెళ్తుందని, సోషల్ మీడియా సంస్థలు నిబంధనలు పాటించాల్సిందేనని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

---

## మోదీ-యూనస్ భేటీ కోసం

# బంగ్లాదేశ్ యత్నాలు..!

**బంగ్లాదేశ్ : భారత ప్రధాని నరేంద్ర మోదీ, బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌ల భేటీ కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఏడు దేశాలతో కూడిన 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్‌స్టెక్) కూటమి సమావేశం సందర్భంగా వీరు చర్చలు జరిపే అవకాశం ఉంది. ఇప్పటికే ఢాకాకు చెందిన అధికారులు భారత విదేశాంగశాఖను సంప్రదించారు. ఈ విషయంపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ విదేశాంగశాఖ సలహాదారు ఎండీ తౌహిద్ హొస్సాని ఓ ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ "బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా ఇరువురు నేతల మధ్య ద్వైపాక్షిక చర్చలు ఏర్పాటుచేయడంపై.. ఇప్పటికే భారత్‌తో దౌత్యపరంగా సంప్రదింపులు జరిపాం" అని పేర్కొన్నారు. ఏప్రిల్ 2-4 మధ్యలో ఈ సదస్సు థాయ్‌లాండ్‌లో జరగనుంది. మరోవైపు మహమ్మద్ యూనస్ మార్చి 28న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ కానున్నారు.**





2024 సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్ విదేశాంగశాఖ సలహాదారు ఎండీ తౌహిద్‌తో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ చర్చలు జరిపారు. ఈసందర్భంగా ఇరుదేశాల దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకొనే అంశాన్ని ప్రస్తావించారు. నాటినుంచి ఇరుదేశాలు వివిధస్థాయిల్లో అధికారులు చర్చలు జరిపారు. డిసెంబర్ 9వ తేదీన విదేశాంగశాఖ కార్యదర్శులు భేటీ అయ్యారు.

### బంగ్లాపై తులసీ కామెంట్స్‌పై స్పందించిన అమెరికా..

బంగ్లాదేశ్‌లోని పరిస్థితులపై ఇటీవల తమ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ చేసిన వ్యాఖ్యలపై అమెరికా స్పందించింది. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టమ్మీ బ్రూస్ మాట్లాడుతూ అమెరికా ఎలాంటి హింసనైనా.. మైనార్టీలపై వివక్షను ఖండిస్తుంది. అదే సమయంలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం తీసుకొన్న చర్యలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. వాటిని తాము గమనిస్తున్నామని.. భవిష్యత్తులో కూడా ఆ దేశం వాటిని కొనసాగిస్తుందని భావిస్తున్నట్లు వెల్లడించారు.


ఇటీవల భారత్ పర్యటన సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో బంగ్లా పరిస్థితులపై అడిగిన ప్రశ్నకు గబ్బార్డ్ బదులిచ్చారు. 'బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరగడం అధ్యక్షుడు ట్రంప్‌నకు, ఆయన పరిపాలనకు ఆందోళన కలిగించే అంశం. దీనిపై బంగ్లా తాత్కాలిక ప్రభుత్వంతో ట్రంప్ చర్చలు ప్రారంభించారు' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె బంగ్లాపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. వాటిని బంగ్లాదేశ్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది.

# హార్దిక్ మానసిక క్షోభ అనుభవించాడు

## బయోపిక్ తీయొచ్చు: కైఫ్

**సరిగ్గా ఏడాది కిందట గత ఐపీఎల్ సందర్భంగా భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యపై తీవ్ర విమర్శలు రేగాయి. తమ అభిమాన క్రికెటర్ రోహిత్‌ను కాదని.. ముంబయి ఇండియన్స్ సారథ్య బాధ్యతలను పాండ్యకు అప్పగించడంపై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాచుల సమయంలో హార్దిక్‌ను హేళన చేస్తూ కవ్వించారు. అయినా, ఎక్కడా నోరు జారకుండా ముందుకుసాగాడు. తన ఆటతీరుతోనే టీమ్‌ఇండియాలో తానెంత కీలక ఆటగాడినో నిరూపించాడు. విమర్శలు చేసినవారే ప్రశంసించేలా పాండ్య ఎదిగాడు. ముంబయి జట్టు తరఫున హార్దిక్ పాండ్య ప్రెస్ కాన్ఫరెన్స్‌లోనూ చాలా హుందాగా మాట్లాడాడు. ఒక్క ఏడాదిలోనే రెండు దశలను చూసిన పాండ్య జీవితాన్ని తప్పకుండా బయోపిక్ లేదా డాక్యుమెంటరీ తీయొచ్చని భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ వ్యాఖ్యానించాడు.**





### ముంబయి సిక్సర్ కొట్టేయాలని..

"ఎంత బాధ కలిగినా దానిని తనలోనే ఉంచుకొన్నాడు. బయట ఏమనుకున్నా పట్టించుకోకుండా ముందుకు సాగాడు. గొప్పగా సత్తా చాటి కమ్‌బ్యాక్ ఇచ్చాడు. ఈ క్రమంలో కొన్ని రోజులు అతడి ప్రయాణం దారుణంగా ఉంది. ప్రేక్షకుల నుంచి హేళనలు ఎదుర్కొన్నాడు. అతడిని తక్కువ చేసి సోషల్ మీడియాలో తమకు ఇష్టం వచ్చినట్లు రాసేశారు. ఎన్నో అవమానాలు బాధించినా ప్లేయర్‌గా ముందుకుసాగాడు. ఆటగాడు ఎప్పుడూ వాటిని మరిచిపోలేదు. అతడిని పక్కనపెట్టినా ఫర్వాలేదు. కానీ, అవమానించడం మాత్రం సరైంది కాదు. మానసికంగా చాలా క్షోభ అనుభవించాడు. అలాంటి పరిస్థితుల్లోనూ టీ20 ప్రపంచకప్‌లో సత్తా చాటాడు. ఫైనల్‌లో దక్షిణాఫ్రికా డేంజరస్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్‌ను ఔట్ చేశాడు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్‌లో జంపా బౌలింగ్‌లో కొట్టిన రెండు సిక్స్‌లు ఎంత విలువైనవో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బ్యాట్‌తోపాటు బంతితోనూ సింహంలా పోరాడాడు. అతడిపై ఏదైనా బయోపిక్ తీయాలనుకుంటే మాత్రం గత ఏడు నెలలు ఒకెత్తు.. అంతకుముందు ఐపీఎల్ సమయంలో జరిగిన సంఘటనలు మరో ఎత్తు. తన బలాలను నమ్ముకొని నిశ్శబ్దంగా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు" అని కైఫ్ వెల్లడించాడు.


### పాండ్యతో జాగ్రత్త..

"ఐపీఎల్ 2025 సీజన్‌లో హార్దిక్ పాండ్యతో ప్రత్యర్థులు జాగ్రత్తగా ఉండాలి. తప్పకుండా ముంబయి టాప్-4లోకి వస్తుంది. అభిమానులు మళ్లీ పాండ్యకు సపోర్ట్ ఇవ్వాలి. రోహిత్ అతడికి అండగా నిలవాలి. పాండ్య తన పేలవ దశ నుంచి బయటపడ్డాడు. భారత్ రెండు కప్‌లను సాధించడంలోనూ కీలక పాత్ర పోషించాడు. కష్టాలను ఎదురొడ్డి పోరాడటం నిజంగా అభినందనీయం" అని కైఫ్ ప్రశంసించాడు.

# టీమ్‌ఇండియాకు బీసీసీఐ భారీ నజరానా..

## ఆ ప్రైజ్‌మనీకి మూడు రెట్లు!


**దాదాపు 12 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి కప్‌ను సొంతం చేసుకుంది. అద్భుతమైన ప్రదర్శన చేసిన భారత జట్టుకు బీసీసీఐ కూడా భారీ నజరానాను ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటనను బీసీసీఐ జారీ చేసింది. జట్టు సభ్యులకు రూ.58 కోట్లను క్యాష్ రివార్డుగా అందించనుంది.**



"రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు టోర్నీ ఆసాంతం ఆధిపత్యం ప్రదర్శించింది. ఒక్క ఓటమి లేకుండా కప్‌ను సొంతం చేసుకుంది. బంగ్లాదేశ్‌తో విజయం సాధించి ట్రోఫీని ఘనంగా ప్రారంభించిన టీమ్‌ఇండియా.. పాకిస్థాన్, న్యూజిలాండ్ కూడా చిత్తు చేసింది. ఇక సెమీస్‌లో ఆస్ట్రేలియాను మట్టి కరిపించి ఫైనల్‌కు చేరుకుంది. అక్కడా కివీస్‌ను ఓడించి కప్‌ను సొంతం చేసుకుంది. వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలను దక్కించుకున్న టీమ్‌ఇండియా ఆటగాళ్ల నిబద్ధతను బోర్డు గుర్తించకుండా ఉండదు. వారి శ్రమకు ఈ క్యాష్ ప్రైజ్‌ను అందిస్తుంది. ఆటగాళ్లు, సపోర్ట్ సిబ్బందికి నజరానా ప్రకటించడం ఆనందంగా ఉంది. దీనికి వారంతా అర్హులే. అంతర్జాతీయ వేదికపై భారత క్రికెట్ ఉన్నతస్థానాలకు దూసుకెళ్తోంది" అని బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. విజేతగా నిలిచిన భారత్‌కు రూ.19.50 కోట్ల వరకు ఐసీసీ నుంచి ప్రైజ్‌మనీ లభించిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఓటమి పాలైన కివీస్‌కు రూ.9.70 కోట్ల వరకు దక్కాయి. రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్ వరుసగా ఏడాది వ్యవధిలో రెండో ఐసీసీ టైటిల్‌ను గెలుచుకోవడం గమనార్హం.

# చాహల్-ధనశ్రీ భరణం వార్తల వేళ.. మహ్‌వశ్ పోస్టు వైరల్

**టీమ్ ఇండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్ డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. అలాగే చాహల్- ధనశ్రీ విడాకుల ప్రక్రియ తుదిదశకు చేరుకుందన్న వార్తలు వస్తున్నాయి. ఈ తరుణంలో మహ్‌వశ్ ఇన్‌స్టా వేదికగా చేసిన ఓ పోస్టు వైరల్‌గా మారింది.**



"అబద్ధాలు, దురాశ, మోసానికి దూరంగా ఉంచిన దేవుడా.. నీకు ధన్యవాదాలు. అందుకే ఇవాళ అద్దం ముందు ధైర్యంగా నిల్చోగలుగుతున్నా" అనే అర్థం వచ్చేలా పోస్టు పెట్టిన ఆమె లవ్ సింబల్స్‌తో ఉన్న డ్రెస్‌లో దిగిన ఫొటోలను షేర్ చేశారు. దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ (%×జజ జష్ట్రుఎజూఅశీఅం ౧తీశీజూష్ట్రు౧%) ఫైనల్ మ్యాచ్‌ను మహ్‌వశ్, చాహల్ కలిసి వీక్షించారు. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేశారు. వీరిద్దరూ కలిసి కన్పించడం ఇదే తొలిసారి కాదు. గతేడాది డిసెంబరులోనూ చాహల్‌తో కలిసి దిగిన ఓ ఫొటోను ఆమె షేర్ చేశారు. అప్పట్లోనే వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు రాగా.. మహ్‌వశ్ వాటిని తోసిపుచ్చింది. అవన్నీ నిరాధారమని, తప్పుడు కథనాలు సృష్టించొద్దని కోరింది.

ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌కు చెందిన మహ్‌వశ్ దిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా వర్సిటీ నుంచి మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసింది. ప్రాంక్ వీడియోలతో యూట్యూబ్‌లో పాపులర్ అయ్యింది. దీంతోపాటు ఓ ప్రముఖ ఎఫ్‌ఎంలో రేడియో జాకీగానూ గుర్తింపు సాధించింది. ప్రాంక్‌తో పాటు మహిళా సాధికారతపై అవగాహన కల్పించే అంశాలపైనా వీడియోలు చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఇదిలాఉంటే.. చాహల్, అతని భార్య ధనశ్రీవర్మకు బాంబే హైకోర్టులో ఊరట లభించింది. చాహల్, ధనశ్రీ విడాకులకు ఆరు నెలల తప్పనిసరి విరామ (కూలింగ్ ఆఫ్ పీరియడ్) గడువును హైకోర్టు రద్దు చేసింది. విడాకుల పిటిషన్‌పై గురువారం నాటికి నిర్ణయం తీసుకోవాలని కుటుంబ న్యాయస్థానాన్ని ఆదేశించింది. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకుంటున్నందున విరామ సమయాన్ని రద్దు చేయాలన్న చాహల్, ధనశ్రీ పిటిషన్‌పై హైకోర్టు ఈమేరకు తీర్పు వెలువరించింది. ధనశ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు సమాచారం.

# విడాకులు తీసుకున్న చాహల్, ధన శ్రీ వర్మ



భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకున్నారు. ముంబయిలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసినట్లు చాహల్ తరఫు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా వెల్లడించారు. విడాకుల పిటిషన్ విచారణ కోసం చాహల్, ధన శ్రీ ఇవాళ మధ్యాహ్నం కోర్టుకు వచ్చారు. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకుంటున్నందున ఆరు నెలల తప్పనిసరి విరామ (కూలింగ్ ఆఫ్ పీరియడ్) గడువును బాంబే హైకోర్టు రద్దుచేసింది. మార్చి 20లోగా విడాకుల పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన కోర్టు విడాకులు మంజూరు చేసింది. ధన శ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు సమాచారం. ఆ మొత్తంలో ఇప్పటివరకు రూ.2.37 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది.

చాహల్, ధన శ్రీల వివాహం 2020లో జరిగిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సామాజిక మాధ్యమాల్లో వీరిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ధనశ్రీ తన పేరు నుంచి 'చాహల్' పదాన్ని తొలగించడంతో వీరు విడిపోతున్నారని వార్తలొచ్చాయి.

# అవన్నీ క్యాన్సిల్... అదీ ధోనీ నిబద్ధత...

## రైనా ఆసక్తికర వ్యాఖ్యలు




**అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత ఎంఎస్ ధోనీ () కేవలం ఐపీఎల్‌లోనే ఆడుతున్న సంగతి తెలిసిందే. గత రెండు సీజన్ల నుంచి అదే చివరిదని ప్రచారమూ సాగింది. ఇప్పుడు కూడా అలాగే అనుకొన్నప్పటికీ.. ధోనీ మాత్రం ఉత్సాహంగా ప్రాక్టీస్ చేస్తూ ఆ అనుమానాలన్నింటినీ పటాపంచలు చేసేశాడు. మరో నాలుగు సీజన్లు ఆడేలా ఉన్నాడని మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప ఇప్పటికే వ్యాఖ్యానించాడు. తాజాగా ఆటపై ధోనీకి ఉన్న నిబద్ధతపై ఒకప్పటి సహచరుడు సురేశ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వీరిద్దరూ కలిసి చెన్నై సూపర్ కింగ్స్‌కు చాలా ఏళ్లు కలిసి ఆడిన సంగతి తెలిసిందే. " గతేడాది ధోనీ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. సిక్సర్లతో ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇప్పుడు సీఎస్కే చాలా బలంగా ఉంది. టాప్-6 వరకు స్ట్రాంగ్‌గా కనిపిస్తోంది. ధోనీ లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయడం ఆ జట్టుకు కలిసొస్తుంది. ఫిట్‌నెస్‌పరంగా చూస్తే ధోనీ కనీసం రెండు సీజన్లు ఆడేలా ఉన్నాడు. అతడినుంచి మరిన్ని హెలికాప్టర్ షాట్లను చూసే అవకాశం లేకపోలేదు" అని రైనా తెలిపాడు.**

### అవన్నీ రద్దు చేసేస్తాడు..

"ఇప్పుడు మీ అందరికీ ఓ రహస్యం చెబుతున్నా. ప్రతిఒక్కరూ అతడి ఫిట్‌నెస్, వికెట్ కీపింగ్ నైపుణ్యాలు, నాయకత్వం గురించి మాట్లాడుతూ ఉంటారు. అయితే, చాలామంది గుర్తించని మరో అంశం ఉంది. అతడి బ్యాట్ నుంచి ఎంత పవర్ వస్తుందో చెప్పండి. ఐపీఎల్ కోసం కనీసం ఒక నెల ముందే చెన్నైకి చేరుకోవడం చాలామంది గమనించి ఉండరు. నేను భారత జట్టుతోపాటు సీఎస్కేకు ధోనీతో కలిసి ఆడా. అప్పుడు కూడా అంతే. ఏవైనా షుటింగ్‌లు ఉంటే వాటిని రద్దు చేసేస్తాడు. కనీసం మూడు గంటల పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసేవాడు. వారంలో కనీసం ఐదు రోజులు సాధన చేసేవాళ్లం. మిగతా రెండు రోజులు మ్యాచ్‌ల్లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయనేది అంచనా వేసి ప్రాక్టీస్ చేసేవాళ్లం. రఫ్ పిచ్‌లను సిద్ధం చేయించుకొని.. స్పిన్నర్లను ఎదుర్కొనేవాళ్లం" అని రైనా వ్యాఖ్యానించాడు.

### ఈసారి బలంగా ఉంది..

"ప్రస్తుత సీజన్ కోసం సిద్ధమవుతోన్న సీఎస్కే జట్టు చాలా బలంగా ఉందని అనుకుంటున్నా. ఇటీవల రవీంద్ర జడేజా ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచి వచ్చాడు. లోకల్ బాయ్ అశ్విన్ మళ్లీ సొంత జట్టులోకి అడుగుపెట్టాడు. సీఎస్కే తరఫున అత్యుత్తమ ముగింపు ఉండాలని కోరుకుంటున్నాడు. పవర్‌ప్లేతోపాటు మిడిల్ ఓవర్లలో బౌలింగ్ చేయగలడు. జడేజా, నూర్ అహ్మద్ నాణ్యమైన స్పిన్నర్లు. ఈ ముగ్గురు జట్టులో ఉంటే 12 ఓవర్ల హైక్వాలిటీ స్పిన్ బౌలింగ్‌ను వేసినట్లే" అని మాజీ క్రికెటర్ విశ్లేషించాడు.

# క్యూట్ కీర్తి భలే ఉన్నావే!



కేరళలో పుట్టినప్పటికీ తమిళనాడులో ఎక్కువ సినిమాలు చేయడంతో కీర్తి సురేష్‌కి తమిళ్ ముద్దుగుమ్మ అనే పేరు పడింది. ఇండస్ట్రీలో తన వారు ఉండటంతో ఆఫర్లు ఈజీగానే వచ్చినా సక్సెస్‌లు మాత్రం అంత ఈజీగా రాలేదు. కెరీర్ ఆరంభం నుంచి నటిగా తనను తాను నిరూపించుకుంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం కావడంతో పాటు నటిగా ప్రతిభ కనబర్చడంతో ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. సాధారణంగా కమర్షియల్ హీరోయిన్స్ అంటే స్కిన్ షో చేసి, రొమాంటిక్ సీన్స్ చేయాల్సి ఉంటుంది. కానీ కీర్తి సురేష్ మాత్రం స్కిన్ షో కి కెరీర్ ఆరంభం నుంచి దూరంగా ఉంటూ వచ్చింది. ఇప్పటికీ చాలా పద్దతిగా స్కిన్ షో చేయకుండానే సినిమాలు చేస్తూ వస్తుంది.

స్కిన్ షో చేయకుండా హీరోయిన్‌గా ఇన్నాళ్లు కొనసాగడం అనేది చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. కానీ కీర్తి సురేష్ మాత్రం మహానటి తో పాటు పలు సినిమాల్లో తన నటనతో మెప్పించి స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్ ఇతర భాషల్లోనూ సినిమాలు చేయడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ఈమధ్య కాలంలో హిందీ సినిమాల్లోనూ నటించడం ద్వారా బాలీవుడ్‌లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన కీర్తి సురేష్ మరిన్ని సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తుంది. మొదటి సినిమా నిరాశ పరచినా వెంటనే ఒక హిందీ వెబ్ సిరీస్‌లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది.

సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో ఫోటోలు షేర్ చేసి సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటారు. కానీ కీర్తి సురేష్ మాత్రం స్కిన్ షో చేయకుండానే ఫోటోలను షేర్ చేస్తూ వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా కీర్తి సురేష్ మరోసారి క్యూట్ ఫోటోలు షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది. సింపుల్ డ్రెస్‌లో లూజ్ హెయిర్‌తో క్యూట్ స్మైల్‌తో పిచ్చెక్కించే విధంగా కీర్తి సురేష్ లుక్ ఉంది. ఈ స్థాయిలో అందంగా ఉన్న కీర్తి సురేష్ ఇంత త్వరగా పెళ్లి చేసుకోవడం బాధగా ఉంది అంటూ కొందరు సరదాగా సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు అన్ని భాషల్లోనూ బిజీ బిజీగా సినిమాలు చేసే విధంగా ఆఫర్లు దక్కించుకునేది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

తెలుగులో కీర్తి సురేష్ చివరగా కల్కి 2898 ఏడీ సినిమాలో వినిపించింది. అందులోని ఒక రోబోకి కీర్తి సురేష్ వాయిస్ ఓవర్ ఇచ్చింది. అంతకు ముందు తెలుగులో భోళా శంకర్ సినిమాలో నటించింది. ఆ సినిమాలో హీరోయిన్‌గా కాకుండా కీలక పాత్రలో నటించింది. టాలీవుడ్‌లో నానికి జోడీగా దసరా సినిమాలో హీరోయిన్‌గా నటించడం జరిగింది. తెలుగులో మరిన్ని సినిమాలను ఈమె చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ ప్రస్తుతం ఈమె దృష్టి మొత్తం హిందీ సినిమాలపై ఉన్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత కూడా వరుసగా సినిమాలు, సిరీస్‌ల్లో నటిస్తూ బిజీగా ఉంది. రెండు తమిళ్ సినిమాలను సైతం ఈమె నటిస్తోంది. అతి త్వరలోనే ఈమె నటిస్తున్న అక్క వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది.

# బుక్కైన సెలెబ్రిటీలు.. విజయ దేవరకొండ, మంచులక్ష్మి, రానా



బెట్టింగ్ యాప్‌ల రచ్చ ఇప్పుడు సినీ ఇండస్ట్రీలోని ప్రముఖులను తాకింది. గత కొద్దిరోజులుగా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న వారిపై హైదరాబాద్ పోలీస్ చర్యలు చేపట్టింది. ఈ తరుణంలోనే యూట్యూబర్ల నుండి ఆర్టిస్టులకు వరకు బెట్టింగ్ యాప్స్ ప్రమోటో చేస్తున్నవారిపై కేసులు కూడా నమోదయ్యాయి. సైబరాబాద్ పోలీసులు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి, విజయ దేవరకొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్ సహా ఇతరుల కేసు నమోదు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లోని మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆరుగురు సినీ ప్రముఖులు, 19 మంది సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌లపై ఈ కేసు నమోదైంది. భారతీయ న్యాయ సంహిత (%దీచీ%) లోని సెక్షన్లు 318 (4), 112 %తీ/ష% 49, తెలంగాణ గేమింగ్ చట్టంలోని 3, 3 (%ూ%) అండ్ 4 అలాగే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2008లోని 66%ఱ% కింద ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ (%ఖీ×=%) బుక్ చేసారు.

**మియాపూర్ నివాసి ఫణింద్ర శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు**

మియాపూర్ నివాసి ఫణింద్ర శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఇంకా ఇతర ప్లాట్‌ఫామ్స్ ని చాల మంది ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌లను ప్రోత్సహిస్తున్నారని అతను పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం సమాజాన్ని ఇంకా యువతకు హాని కలిగిస్తున్నాయని, వీటి బారిన పడి తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారని ఫిర్యాదుదారుడు తెలిపారు. 1867 పబ్లిక్ గ్యాంబ్లింగ్ చట్టాన్ని ఉల్లంఘించి జూదం ఆడటాన్ని ప్రోత్సహించే మొబైల్ యాప్‌లు, వెబ్‌సైట్‌ల గురించి ఆందోళన వ్యక్తం చేసిన వినయ్ వంగల (40) అనే ప్రైవేట్ ఉద్యోగి చేసిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీసులు ఈ సోమవారం 11 మంది సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్‌లపై కేసు బుక్ చేశారు.


# ఆసక్తికరంగా 'లూసిఫర్2: ఎంపురాన్' ట్రైలర్




మలయాళ హీరో మోహన్‌లాల్ నటించిన 'లూసిఫర్2: ఎంపురాన్' తెలుగు ట్రైలర్ ను విడుదల చేసింది. 2019లో వచ్చిన లూసిఫర్ చిత్రానికి సీక్వెల్‌గా ఈ మూవీని తెరకెక్కించారు. మోహన్‌లాల్ ను ఎలివేషన్ చేస్తూ ఉన్న ఈ ట్రైలర్ ఉంది. హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తూ కీలక పాత్రలో నటించారు. పొలిటికల్ వారసుడు కోసం జరిగే ఈ సన్నివేశాలతో ఆసక్తికరంగా ట్రైలర్ ఉంది. దీనికి దీపక్ దేవ్ ఇచ్చిన బీజీఎమ్స్ అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లింది. మార్చి 27న విడుదల కానున్న ఈ మూవీపై తెలుగులో కూడా భారీ అంచనాలు ఉన్నాయి. భారీ బడ్జెట్‌తో లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మించగా తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని నిర్మాత దిల్‌రాజు రిలీజ్ చేస్తున్నారు. "ఎల్ 2 ఎంపురాన్'లో స్టీఫెన్ గట్టుపల్లి (ఖురేషి అబ్రమ్)గా మోహన్‌లాల్, ఆయనకు రైట్ హ్యాండ్‌లా జయేద్ మసూద్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు.

# మలైకా బ్యాక్ లెస్ ఫోజ్

మలైకా అరోరా తన బోయ్ ఫ్రెండ్ అర్జున్ కపూర్ నుంచి విడిపోయిన సంగతి తెలిసిందే. ఏడాది కాలంగా మీడియా హెడ్ లైన్స్ లో ఇది ప్రధాన అంశం. ప్రస్తుతం రియాలిటీ షోల జడ్జిగా, ఫ్యాషన్ షోలలో ట్రెండ్ సెట్టర్ గా మలైకా హృదయాలను గెలుచుకుంటోంది. పూర్తిగా తన కెరీర్ పైనే దృష్టి సారించింది. సోషల్ మీడియాల్లో నిరంతరం తన అభిమానులను టీజ్ చేసే 50 ఏళ్ల మలైకా ఇప్పుడు మరో కొత్త ఫోటోషఉట్ తో యూత్ హృదయాల్లో గిలిగింతలు పెట్టింది. మలైకా పూల్ సైడ్ అందంగా స్మైలిస్తున్న ఈ ఫోటోగ్రాఫ్ వైరల్ గా దూసుకెళుతోంది. స్విమ్ సూట్ లో ఫోటోగ్రాఫ్ కి ఒక అందమైన క్యాప్షన్ ని కూడా జోడించింది మలైకా. 'నాకు నేను బాగా ఇష్టం' అని దీనికి క్యాప్షన్ ఇచ్చింది. "మనం మన భయంకరమైన 40లలోకి, అద్భుతమైన 50లలోకి, సెలి 60లలోకి, సాసీ 70లలోకి ప్రవేశిస్తాము. మనసును మాట్లాడటానికి మరింత స్వేచ్ఛను ఇస్తాము. ఇది చాలా అందంగా ఉంది!" అని నోట్ లో రాసింది మలైకా. దీనిని బట్టి 40లలో మలైకా ఎదుర్కొన్న భయంకరమైన అనుభవాలను ప్రతి ఒక్కరూ సులువుగా గ్రహించగలరు. ప్రేమాయణాలు, పెళ్లి బ్రేకప్ లు వగైరా విషయాలు భయంకరమైనవి అనేది మలైకా ఉద్దేశం. సీనియర్ బ్యూటీ మలైకా అరోరా షోకి జడ్జిగా ఉండగా ఇటీవల 16 ఏళ్ల పార్టిసిపెంట్ తనను చూస్తూ అనుచిత హావభావాలతో వేడెక్కించిన వీడియో వైరల్ అయింది. అయితే ఈ వీడియోలో టీనేజర్ ని మలైకా చీవాట్లు పెడుతూ కనిపించింది. ఎంఎక్స్ ప్లేయర్ 'హిప్ హాప్ ఇండియా సీజన్ 2' తాజా ఎపిసోడ్‌లో ఈ సంఘటన జరిగింది. టీనేజీ బోయ్ డ్యాన్స్ రియాలిటీ షోలో మలైకా ను చూస్తూ రెచ్చిపోయాడు. డ్యాన్స్ చేస్తూ, కళ్లతోనే మలైకాను కవ్వించాలని చూసాడు. దీనికి మలైకా నుండి గట్టి స్పందన వచ్చింది. అతడి డ్యాన్స్ ప్రదర్శన తర్వాత మలైకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, "దయచేసి మీ అమ్మగారి ఫోన్ నంబర్ నాకు ఇవ్వండి. మీకు 16 సంవత్సరాలు మాత్రమే.. అయినా నన్ను చూస్తూ, కన్నుగీటుతూ, డ్యాన్స్ సమయంలో ముద్దులు పెడుతున్నారు"అంటూ సీరియస్ అవుతూ.. మలైకా షోని రక్తి కట్టించింది. ఆ కుర్రాడి తండ్రిని వేదికపైకి పిలిచినప్పుడు సీన్ కూల్ అయింది. తరువాత మలైకా – న్యాయమూర్తి రెమో డిసౌజా ఆ టీనేజర్‌తో సరదాగా మాట్లాడారు.



# రెండో ప్రాజెక్టు పనుల్లో నిహారిక

కొణిదెల నీహారిక తన నిర్మాణంలో 'కమిటీ కుర్రాళ్లు' సినిమా విజయాన్ని అందుకోవడంతో ఇప్పుడు రెండో ప్రాజెక్టు పనుల్లో బిజీగా ఉన్నారు. తన ప్రాజెక్టులలో చిరకాలంగా అసోసియేట్ అయిన మానసశర్మకు అవకాశం ఇస్తున్నారు. ఆమె దర్శకత్వంలో రెండో సినిమా నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించబోతున్నారు. మానసశర్మ గతంలోనే నిహారిక దగ్గరే క్రియేటివ్ డైరెక్టర్‌గా ఉంటూ వస్తున్నారు. ఒక చిన్న ఫ్యామిలీ వెబ్‌సిరీస్ 'బెంచ్ లైఫ్' చేశారు. సినిమా చేయడం ఇదే తొలిసారి. కమిటీ కుర్రాళ్ల సినిమా మేకింగ్ విషయంలోనూ, ప్రొడక్ట్‌ను లాంచ్‌చేసే విషయంలో నిహారిక చాలా చురుగ్గా వ్యవహరించారు. తాజా ప్రాజెక్టుకు ఇంకా టైటిల్ ఖరారు చేయలేదు. త్వరలోనే చిత్ర విశేషాలను వెల్లడిస్తామని నిహారిక వెల్లడించారు.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339